


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 17-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 267 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కాపులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

- కాపులను చంద్రబాబు దారుణంగా మోసం చేశారు
- తొలి బడ్జెట్‌లోనే రెండువేల కోట్లు కేటాయించాం
- ఇచ్చిన హామీలన్నింటికీ కట్టుబడి ఉన్నాం
- బడ్జెట్‌పై చర్చలో సీఎం వైఎస్ జగన్



అమరావతి: కాపుల రిజర్వేషన్లపై ఎన్నికల సమయంలో తాము ఏ విషయం అయితే చెప్పామో.. దానికి ఖచ్చితంగా కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా ఎన్నో కులాలు రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేస్తున్నాయని, కానీ సుప్రీంకోర్టు తీర్పులను అనుసరించి తాము ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని సీఎం వివరించారు. రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకోవాలని సీఎం అన్నారు. కాపు కార్పొరేషన్‌కు ఏడాదికి రెండు వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పామన్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. దానికి అనుగుణంగానే తొలి బడ్జెట్‌లోనే వారి సంక్షేమం? కోసం? రెండువేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు వైఎస్ జగన్ చెప్పారు. మంగళవారం బడ్జెట్‌పై చర్చలో సీఎం వైఎస్ జగన్ పాల్గొన్నారు. కాపుల సంక్షేమంపై మీ వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పాలంటూ

తరువాయి 2లో..

## ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా బిశ్వభూషణ్



దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గవర్నర్‌ను కేంద్రం నియమించింది. ఒడిశాకు చెందిన భాజపా సీనియర్ నేత, ఆ రాష్ట్ర మాజీ మంత్రి బిశ్వభూషణ్ హరిచందన్‌ను నియమిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. చత్తీస్‌గఢ్ గవర్నర్‌గా అనసూయ ఊకేను నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత నుంచి ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు ఈఎస్‌-ఎల్ నరసింహన్ ఉమ్మడి గవర్నర్‌గా కొనసాగారు. గత కొంతకాలంగా ఏపీకి కొత్త గవర్నర్ నియామకంపై ఊహాగానాలు నెలకొన్నాయి. ఒకానొక సందర్భంలో కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్‌ను నియమించనున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బిశ్వ భూషణ్ హరిచందన్‌ను నియమిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది.

***బిశ్వభూషణ్ కవి కూడా..***

బిశ్వభూషణ్ ప్రముఖ న్యాయవాది. జనసంఘ్, జనతా పార్టీలో ఆయన పనిచేశారు. 1980 నుంచి 1988 వరకు ఒడిశా భాజపా అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. 1988లో జనతాపార్టీలో చేరిన బిశ్వభూషణ్.. మళ్లీ 1996లో భాజపాలో చేరారు. బిశ్వభూషణ్ కవి కూడా. ఒడియాలో ఆయన పలు గ్రంథాలు రాశారు.

మారుబటాస్, రాణా ప్రతాప్, శేషజలక్, అస్తశిఖ, మానసి గ్రంథాలను రాయన రాశారు. సుదీర్ఘమైన రాజకీయ జీవితం కలిగిన బిశ్వభూషణ్ చిలికా, భువనేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిథ్యం వహించారు.

2004లో బిజద-భాజపా సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

## కాపు రిజర్వేషన్లపై మీ వైఖరేంటి : చంద్రబాబు



అమరావతి: కాపు రిజర్వేషన్ల అంశం ఇవాళ్టిది కాదని.. గత కొన్నేళ్లుగా ఆ సామాజిక వర్గానికి చెందిన వారు పోరాడుతున్నారని ప్రతిపక్ష నేత చంద్రబాబు అన్నారు. కాపు రిజర్వేషన్లపై తనను విమర్శిస్తే తాను సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని.. దానికి స్పీకర్ అవకాశం ఇవ్వాలన్నారు. సభా నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు లేచినప్పుడు అవకాశం ఇవ్వడం సంప్రదాయంగా వస్తోందన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో భాగంగా కాపు రిజర్వేషన్ల అంశంపై చంద్రబాబు మాట్లాడారు. పదిశాతం రిజర్వేషన్లు ఓసీలకు ఇస్తే.. అందులో కాపులకు 5 శాతం కేటాయిస్తూ తమ ప్రభుత్వ హయాంలో బిల్లు తీసుకొచ్చామని చెప్పారు. కాపులకు 5శాతం బిల్లుపై ప్రస్తుత ప్రభుత్వ వైఖరేంటో చెప్పాలని

తరువాయి 2లో..

## సదావర్తి భూముల్లో అక్రమాలపై విచారణ జరిపిస్తాం



అమరావతి : సదావర్తి భూముల్లో అక్రమాలపై విచారణ జరిపిస్తామని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో దేవదాయ శాఖ భూములపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి వెల్లంపల్లి సమాధానమిచ్చారు. సింహాచలం దేవస్థానం పంచగ్రామాల ప్రజలను మభ్యపెట్టేందుకు గత ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని మంత్రి వెల్లంపల్లి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తొలి కేబినెట్‌లోనే ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి అడ్వొకేట్ జనరల్‌తో సమీక్ష చేపట్టారని వెల్లడించారు. ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని

తరువాయి 2లో..

## ఎస్‌బీఐకు 7 కోట్ల జరిమానా

దిల్లీ : ఆర్బీఐ నిర్దేశించిన బ్యాంకింగ్ నిబంధనలను సరిగా పాటించనందుకు ఎస్‌బీఐకు రూ.7 కోట్ల జరిమానా విధిస్తూ ఆర్బీఐ నిర్ణయం తీసుకుంది. ఋణాల వర్గీకరణ, బ్యాంకింగ్ మోసాలను పసిగట్టడం, వాటిని నివేదించడం వంటి వాటిలో నియంత్రణా లోపాలు ఉన్నందుకు ఆర్బీఐ ఈ చర్య తీసుకుంది. బ్యాంకింగ్ విధుల్లో ప్రధానంగా ఆదాయం గుర్తింపు, ఆస్తుల వర్గీకరణ నిబంధనలు, కరెంట్ ఖాతాలు తెరవటం, వాటి నిర్వహణ, పెద్దస్థాయి రుణాలపై సమాచారం అందించటం, బ్యాంకింగ్ మోసాలు ముందే పసిగట్టి వాటిని వర్గీకరణ చేయటం వంటి వాటిపై ఆర్బీఐ నిఘా ఉంచుతుంది. ఎస్‌బీఐ వీటిని సరిగా అమలు చేయకపోవటం వల్ల సెక్షన్ 47ఎ(1)(సి) బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949 కింద ఆర్బీఐ ఈ జరిమానా విదించింది. ఎస్‌బీఐలో తనిఖీ చేసిన తర్వాత అందిన నివేదికలను బట్టి బ్యాంకింగ్ నిబంధనలను పాటించనందుకుగాను వారికి జరిమానా నోటీసులు పంపినట్లు ఆర్బీఐ అధికారి ఒకరు తెలిపారు.

## ముంబయిలో కూలిన భవనం

### 12 మంది మృతి

### విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..



ముంబయి: ముంబయిలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. డోంగ్రి ప్రాంతంలోని తండెల్ వీధిలో నాలుగు అంతస్తుల కేసరీభాయ్ భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో 12 మంది మృతి చెందినట్లు సమాచారం. భవనం శిథిలాల కింద మరో 30 మందికి పైగా చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఐదుగురిని రక్షించారు. క్షతగాత్రుల్ని స్థానిక జేజే ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగు తున్నాయి. అప్రమత్తమైన అధికార యంత్రాంగం ముందస్తు చర్యల్లో భాగంగా చుట్టు పక్కల భవనాల్లోని ప్రజల్ని ఖాళీ చేయించారు. భవనం దాదాపు 80 ఏళ్ల పురాతనమైనదని స్థానికులు తెలిపారు. ఘటన జరిగిన స్థలం ఇరుకుగా ఉండడంతో సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతోంది. అత్యవసర వాహనాలు ప్రమాదం జరిగిన చోటుకి చేరుకోలేకపోతున్నాయి. పోలీసులు సాధారణ

తరువాయి 2లో..

## ఏ సమస్యనైనా 7 రోజుల్లో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశం



విశాఖపట్నం : స్పందన కార్యక్రమంలో వచ్చిన ఏ ఫిర్యాదుకైనా వారం రోజుల్లోగా పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆయన రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో సంతోషం విశ్వసనీయత పెరిగే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎక్కువగా భూమి సమస్యలు వస్తున్నందున వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి అన్నారు. జిల్లా కేంద్రంలో స్పందన జరుగుతున్న సమయంలోనే మండల కార్యాలయాల్లో కూడా జరుగుతుందని ఈ రెంటిని అనుసంధానించినట్లయితే అనేక సమస్యలను అన్నారు. ఉగాది నాటికి రాష్ట్రంలో ఇంటి స్థలం లేని వారు ఎవరూ ఉండకూడదు అనే దిశగా పని చేయాలన్నారు. తెలుగు



తరువాయి 2లో..




## ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవ్..

## టోల్ కట్టాల్సిందే

**జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ**

దిల్లీ: మెరుగైన రోడ్లు కావాలంటే ప్రజలు టోల్ పన్ను కట్టాల్సిందేనని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం వద్ద నిధుల కొరత ఉన్నంత కాలం టోల్ వ్యవస్థ కొనసాగుతూనే ఉంటుందన్నారు. లోక్‌సభలో మంగళవారం సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ గడ్కరీ పై విధంగా స్పందించారు. గత ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం 40వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించిందన్నారు.

టోల్ వ్యవస్థ వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సభలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందిస్తూ.. టోల్ ద్వారా వసూలు చేసిన నిధుల్ని గ్రామీణ, కొండ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి వినియోగిస్తున్నామని గడ్కరీ తెలిపారు.

మెరుగైన సేవలు కావాలంటే ప్రజలు టోల్ కట్టాల్సిందేనని.. ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవని వ్యాఖ్యానించారు.



# వాడవాడలా ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



మధురవాడ : మహా విశాఖ గురు పౌర్ణమి సందర్భంగా మంగళవారం మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న షిరిడి సాయి మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి వేకువజాము నుంచే భక్తులు సాయిబాబా ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మధురవాడ, స్వతంత్ర నగర్, మారికవలస, కొమ్మాది, బక్కన్నపాలెం, పీఎం పాలెం లో ఉన్నటువంటి సాయి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు గురు సేవలో తరించారు, ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వైసిపి ఐదవ వార్డు అధ్యక్షుడు పాతిన శ్రీనివాసరావు, మరియు సీనియర్ నాయకులు జుచీ చంద్ర రావు, ప్రత్యేక పూజలు నిర్వహించారు . అదేవిధంగా మధురవాడ స్వతంత్ర నగర్ పార్క్ వద్ద ఉన్న శ్రీ షిరిడి సాయి ఆలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు అర్జి కేశవ, ప్రెసిడెంట్ నాగరాజు, కార్యదర్శి రమేష్ నాయుడు, కోశాధికారి జీలకర్ర గణేష్, గౌరవ సలహాదారులు పి.సునీల్, దత్త హరికృష్ణ, మోడీ శివ ప్రసాద్.

కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గురు పౌర్ణమి మహోత్సవాలు ఘనంగా జరిగాయి, ముందుగా బాబా విగ్రహానికి కాకడ హారతి, పాలాభిషేకము, పంచామృత అభిషేకం లు జరిపించారు, అనంతరం సహస్ర నామార్చన, అన్నాఅభిషేకము, మధ్యాహ్న హారతి నిర్వహించారు, భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు,

# ఉదయ్‌కి గ్రీన్ సిగ్నల్ పట్ల ఎంపీ ఎంవీవీ హర్షం

**-రైల్వే సహాయమంత్రి సురేష్ చిన్నబసప్ప కి కృతజ్ఞతలు తెలియజేసిన విశాఖ ఎం.పీ ఎం.వీ.వీ**

**- జూన్ 18 న సంబంధిత విషయంపై మంత్రిని కలిసిన ఎంపీ**



విశాఖసిటీ : ఉదయ్ డబుల్ డెక్కర్ కేటాయించడం పట్ల విశాఖ ఎంపీ ఎంవీవీ హర్షం వ్యక్తం చేశారు.విశాఖ విజయవాడ మధ్య నానాటికీ పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ఈ రైల్ అవసరం ఉందన్నారు.ఇదే విషయంపై తాను రైల్వే శాఖ సహాయమంత్రి వర్యులు సురేష్ చిన బసప్ప ని గతనెల 18 న కలవడం జరిగిందనీ, ఆవిషయంపై ఆసమయంలో ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందనీ అన్నారు. ఈ నేపథ్యంలో ఇదేవిషయం పై పలుమార్లు ఢిల్లీ లో సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులకు ఎంపీ ఎం వీ వీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.విశాఖ కు మరిన్ని రైల్ లు కేటాయించేలా కృషిచేస్తానని హామీనిచ్చారు.



**పూర్వవిద్యార్ధి సంఘం మిస్సెస్ ఏవియన్ కాలేజి హైస్కూల్ తరపున నూతనంగా ఎంపికచెయబడిన విశాఖపట్నం మెట్రో రిజియన్ డెవలప్ మెంటు అథారిటీస్ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు ని కలసి అభినందిస్తు రానున్నరోజలలోగ్రేటర్ విశాఖను సుందరనగరంగా తిర్చిదిద్దవలసినదిగా కోరినారు.ఈకార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు గిడితురి నరసింహారావు అధ్యక్షులు మల్లువలస జగధీశ్వరరావు మరియు కార్యదర్శి ఏ వి రాజేశ్వరరావు పాల్గొన్నారు.**

# వేతన ఒప్పందం తక్షణమే ప్రారంభించాలి



**వినతి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం**

గాజువాక: ఉక్కుకార్మికుల వేతన ఒప్పందం తక్షణమే ప్రారంభించాలని అలిండియా స్టీల్ వర్కర్స్‌ఫెడరేషన్ (ఎఐటియుసి) డిమాండ్ చేసింది. అలిండియా స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐటియుసి) పిలుపు మేరకు స్టీల్‌ప్లాంట్‌లోని ఎల్.ఎం.ఎం., డబ్లుఆర్ఎం, ఎం.ఎంఎస్ఎమ్, ఎస్టీఎమ్, విభాగాలలో దర్నాలు నిర్వహించి, ఆయావిభాగాల అధికారులకు ఎఐటియుసి యూనియన్ ప్రతినిధులు వినతి పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. వేతన ఒప్పంద చర్చలు ప్రారంభించాలని, 20శాతం హెచ్ఆర్ఏ, ఫెక్షన్, ప్రభుత్వరంగ పరిశ్రమలను పరిరక్షించాలని ఎఐటియుసి డిమాండ్స్ అని అన్నారు. ఉక్కు యాజమాన్యం ఒప్పందాన్ని అమలు చేయకపోతే పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చిరించినట్లు తెలిపారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఎఐటియుసి నాయకులు డి.దేముడు, ఆర్.దనరాజు, మోహన్‌కుమార్, జి.ఆనంద్, జీవన్,పి.వి.సాగర్, కె.వి.రమణ, తదితరులు ఉన్నారు.

# సాయిబాబాకు పంచామృతాభిషేకం



గాజువాక: పెదగంట్యాడ దయళ్ నగర్ లో వేంచేసిన శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబకు గురుపౌర్ణమి సంధర్భంగా ఆలయ కమిటీ ఆద్వర్యంలో మంగళవారం వైభవంగా పంచామృతాభిషేకాలు, ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రామాలలో ఆలయకమిటీ అధ్యక్షుడు తిప్పల నితీష్ దంపతులు, పరిసరప్రాంత సాయిబాబా భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సంధర్బంగా నితీష్‌దంపతులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆద్యాత్మికంగా ఉండాలని, తద్వారా మనశ్శాంతి పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో తిప్పల అరుణా చినఅప్పారావు దంపతులు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ముంబయిలో కూలిన భవనం

ప్రజానీకాన్ని ప్రమాద స్థలానికి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..**

ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందిస్తూ.. నాకందిన ప్రాథమిక సమాచారం ప్రకారం దాదాపు 15 కుటుంబాలు శిథిలాల్లో చిక్కుకున్నాయి. భవనం సుమారు 100 సంవత్సరాల పురాతనమైనదని తెలుస్తోంది. ప్రస్తుతానికి బాధితుల్ని రక్షించడంపైనే దృష్టి సారించాం. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

**ఎప్పుడో కూల్చివేయాల్సింది...**

ఘటనపై మహారాష్ట్ర హౌసింగ్ అండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఉదయ్ సామంత్ స్పందించారు. 2012 నుంచి భవనం ప్రైవేటు బిల్డర్ చేతిలో ఉందన్నారు. దీన్ని చాలా కాలం క్రితమే కూల్చివేయాల్సి ఉన్నప్పటికీ.. బిల్డర్ నిర్లక్ష్యంతో వదిలేశారన్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని.. దోషుల్ని విడిచిపెట్టేది లేదని వ్యాఖ్యానించారు.

ఇటీవల ముంబయిలో భారీ వర్షాల కారణంగా పలు చోట్ల ఇళ్లు, ప్రహరీలు కూలి పదుల సంఖ్యలో మృతి చెందిన విషయం తెలిసిందే.

## ఏ సమస్యనైనా 7 రోజుల్లో పరిష్కరించాలి

అర్హులైన వారందరికీ ఉగాది పండుగ నాడు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలన్నారు. స్థలాల లభ్యత లేని చోట్ల అనుకూలంగా ఉన్న ప్రవేటు స్థలాలను కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలం మొదలైంది. అందున మలేరియా ఎదుర్కొనేందుకు అన్ని చర్యలను చేపట్టాలన్నారు. మందుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన 4 ఎరువులు క్రిమిసంహారక మందులు సకాలంలో అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి అనేక సూచనలు చేశారు.

విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం పట్ల ప్రజలలో ఆనందం వ్యక్తం అవుతుంది అన్నారు. సమస్యలను 7 రోజులులోగాపూర్తి చేస్తున్నామని, సమస్యల పరిష్కారం పట్ల వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి కి తెలిపారు.

## కాపులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు వేసిన ప్రశ్నకు సీఎం వివరంగా జవాబిచ్చారు. సభలో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్ల కాలంలో? కాపుల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు చేసింది శూన్యమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాపులను బీసీల్లో కలుపుతామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో కాపుల సంక్షేమం కోసం చంద్రబాబు అనేక హామీలను ఇచ్చారని.. వాటిలో ఏఒక్కటి కూడా అమలు చేయలేదని సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాపు, తెలగ, బలిజ కులాలకు ఐదేళ్లలో ఐదువేల కోట్లు కేటాయిస్తామని చంద్రబాబు గత ఎన్నికల సమయంలో చెప్పారని, కానీ ఏ బడ్జెట్‌లో కూడా పూర్తి నిధులను ఖర్చు చేయలేదని గుర్తుచేశారు. నిధుల కేటాయింపు విషయంలో కాపులను ఏవిధంగా మోసం చేశారో.. రిజర్వేషన్లలో కూడా అదే విధంగా మోసం చేశారని మండిపడ్డారు. కాపులను నిర్లక్ష్యానికి గురి చేశారు కనుకే చంద్రబాబు ఈరోజు ప్రతిపక్షంలో కూర్చున్నారని, టీడీపీ బలంగా ఉన్న గోదావరి జిల్లాలో ఎన్ని సీట్లు వచ్చాయో ఒక్కసారి పరిశీలించుకోవాలని సీఎం అన్నారు. ఐదేళ్ల కాలంలో కాపులకు ఏం చేశారో కూడా చెప్పలేని పరిస్థితిలో చంద్రబాబు ఉన్నారని విమర్శించారు.

**కాపు రిజర్వేషన్లపై మీ వైఖరేంటి : చంద్రబాబు**

చంద్రబాబు మాండ్ చేశారు. సామాజిక న్యాయం చేసేందుకే కాపులకు కూడా రిజర్వేషన్లు తీసుకొచ్చామన్నారు. దీనిపై వైకాపా ప్రభుత్వం తమ వైఖరిని సూటిగా తెలియజేయాలన్నారు.

## సదావర్తి భూముల్లో అక్రమాలపై విచారణ జరిపిస్తాం

స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సదావర్తి భూముల్లో అక్రమాలకు సబంధించి పలు అంశాలను మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. 2018 ఆగస్టులో సదావర్తి భూములను అమ్మేయాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ అప్పటి ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో గత ప్రభుత్వం తమిళనాడులోని చిన్న పేపర్‌లో ప్రకటన ఇస్తే.. గుంటూరులోని చంద్రబాబు బినామీలు వెళ్లి ఆ వేలంలో పాల్గొన్నారు. వేలంలో ఎకరం భూమి ధరను రూ. 50 లక్షలు నిర్ణయిస్తే.. చంద్రబాబు బినామీలు రూ. 22లక్షలకే వేలం పాడారు. ఆ తర్వాత సదావర్తి భూముల వేలం అధికారి తమను బతిమిలాడితే.. మరో రూ. 5లక్షలు అధిక ధరకు పాడినట్టు మినిట్స్‌లో రాసుకున్నారు. దేవదాయ శాఖ అధికారి భ్రమరాంబ ఎకరం భూమి ధర రూ. 6 కోట్లు ఉంటుందని ఆర్టీఐ యాక్ట్ ద్వారా తెలిపారు. దీంతో సదావర్తి భూముల అక్రమాలపై న్యాయం కోసం నేను కోర్టును ఆశ్రయించాను. అయితే కోర్టుకెళ్లిన నాపై ఐటీ దాడులు చేయిస్తామంటూ అప్పటి మంత్రి నారా లోకేశ్ బెదిరింపులకు పాల్పడ్డారు. అందుకే సదావర్తి భూములపై విజిలెన్స్ దర్యాప్తు చేయించాలని ఆర్కే కోరారు.



**దీనిపై మంత్రి వెల్లంపల్లి మాట్లాడుతూ..** సదావర్తి భూముల వ్యవహారంలో ప్రభుత్వానికి అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. సీనియర్ అధికారి ద్వారా దీనిపై విచారణ చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షనేత చంద్రబాబు మాట్లాడుతూ.. సదావర్తి భూములకు టైటిల్ డీడ్ లేదని చెప్పుకొచ్చారు. అయితే దీనిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారథి తప్పుపట్టారు. సదావర్తి భూములకు టైటిల్ డీడ్ లేదని చంద్రబాబు చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. టైటిట్ డీడ్ లేని భూమిని రాష్ట్ర ప్రభుత్వం మరొకరికి అంటగట్టొచ్చా అని ప్రశ్నించారు.

**కాపులకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి: అంబటి**

కాపుల సమస్యలు పరిష్కరిస్తామని తెదేపా గతంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వైకాపా ఎమ్మెల్యే అంబటి రాంబాబు అన్నారు. ఆ సమస్యలు పరిష్కరించనందున తెదేపా అధినేత చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో అంబటి మాట్లాడుతూ.. తెదేపా ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో కాపు రిజర్వేషన్ల అంశాన్ని పొందుపరిచిందని గుర్తు చేశారు. కాపు రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్‌ను నియమించి నిర్ణీత కాల వ్యవధిలో బీసీలకు నష్టం జరగకుండా సమస్యను పరిష్కరిస్తామన్నారని చెప్పారు. నిర్ణీత వ్యవధిలో కాపుల సమస్యను పరిష్కరిస్తారని చెప్పి.. వారికి ఎలాంటి న్యాయం చేయనందున చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





మాధవధార : మురళి నగర్ లో గల శ్రీసీతారామాలయం సముదాయంలో వెలిసిన శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరంలో గురు పౌర్ణమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా విశేషంగా నిర్వహించారు. ఉదయం నుంచి బాబా వారికి విశేషమైన పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కలుగజేశారు. ఈ కార్యక్రమం రామాలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ గురుపూజా మహోత్సవం లో శ్రీమాన్ రేజేటి రామాచారి, బ్రహ్మశ్రీ బాదంపూడి సుబ్రమణ్య శివాచార్య కనకమహాలక్ష్మి దేవస్థానం ప్రధాన అర్చకులు దేశ్ ఆచార్యులు మరియు నగర స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్‌రావు దంపతులు మరియు విశేషమైన భక్త జనులు పాల్గొని సాయిబాబా వారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థ, అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

సాయంత్రం ఆలయ ప్రాంగణ సముదాయంలో సీతారామచార్యులు, శేషస్వామి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణాన్ని జరిపించారు.





# విశాఖ ఉక్కులో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీచేయాలి



గాజువాక: స్టీల్‌ప్లా ంట్‌లో పలు విభాగాలలో ఖాళీగా ఉన్న పలు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ ఇంటక్ నాయ కుల ఉక్కు డైరెక్టర్ కె.సి.దాస్‌కు వినతి పత్రాన్ని మంగళవారం అందజేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పలు విభాగాలలో ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండడంవలన పనిభారం ఎక్కుఅవుతుందని, దీని వలన ఉక్కు ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది దీనిని ఉక్కు యాజమాన్యం గుర్తించి తక్షణమే ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందిని తెలిపారు. ఉక్కుడైరెక్టర్ సానుకూలంగా స్పందించారని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు ఉక్కు నాయకులు తెలిపారు. వినతి పత్రాన్ని అందించిన వారిలో ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రిరాజశేఖర్, నాయకులు గంధం వెంకటరావు, నీరుకొండ రామచంద్రరావు, సంపూర్ణం, గౌరీప్రసాద్, గంగవరం గోపీ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- 55వ వార్డు మదీనాబాగ్ కాలనీ సందర్శన
- జ్వరగ్రస్తుని ఇంటిని సందర్శించి పలు సూచనలు
- ఇల్లు, పరిసరాలు మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- కాలనీ బ్లాకుల మధ్య పరిశుభ్రంగా ఉంచాలి
- డ్రెయిన్లు, కాలువలలో మురుగు ప్రవహించేలా చూడండి
- స్ప్రేయింగ్, ఫాగింగ్ నిర్వహించండి
- కాలనీ వాసులు గ్రూపులుగా ఏర్పడి పరిశుభ్రత పాటించాలి
- మేన్‌హోల్స్ వేసి మురుగు ప్రవహించేలా చర్యలు
- కాలనీలో ఎన్ని గృహాలులో లబ్దిదారులు చేరారు
- ఇంకా ఖాళీగా ఉన్న వివరాలు తెలియజేయండి.

**- కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం : సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. పెందుర్తి నియోజకవర్గం 55వ వార్డు మదీనాబాగ్ కాలనీని సందర్శించి జ్వరపీడితులను మంగళవారం పరామర్శించారు. కాలనీ 47వ బ్లాక్‌లో మలేరియా జ్వరపీడితుని కుటుంబాన్ని సందర్శించి వివరాలు తెలుసుకొన్నారు. అనంతరం 55వ బ్లాక్ నివాసితులు డ్రెయిన్లలో మురుగు నిల్వ ఉండి పోతోందని, బ్లాకుల మధ్య చెత్త పేరుకు పోతోందని ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ డ్రెయిన్లలో మురుగు లేకుండా చూడాలని, మేన్‌హోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్లాకుల మధ్య చెత్తను, పైపులు లీకేజీలను ఆయా నివాశితులే చూసుకోవాలని, ఏపిడి స్వయం సహాయ సంఘాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కాలనీలలో చాలా వరకు ఎవరు నివాసం ఉండడం లేదని పేర్కొనగా బ్లాకుల వారీగా అసలు నివాశితులు, ఖాళీ గృహాలు తదితర అంశాలతో నివేదిక సమర్పించాలని జోనల్ కమిషనర్ శ్రీధర్‌ను ఆదేశించారు.తొలుత 59వ వార్డు నాతయ్యపాలెం, అనంతరం లుంబిని పార్కులను సందర్శించి చెత్త తరలింపును పరిశీలించారు. కమిషనర్ వెంట 5 వ జోనల్ కమిషనర్ శ్రీధర్, ఇఇ వేణుగోపాల్, ఏ.ఇ మణికంఠకుమార్, యస్.ఐ శ్రీనివాసరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, మలేరియా అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యా పరిష్కారానికి వాట్సప్, ఫోన్ చేయండి

**- టోల్ ఫ్రీ నెంబర్ (ఉచిత కాల్) 180042500009 కు ఫోన్ చేయండి**
**- వాట్సప్, టెలి గ్రాం కు 9666909192 కు సందేశం ఇవ్వండి**
**- ప్రజలకు ఎదురయ్యే పారిశుధ్యం, భూగర్భ డ్రైనేజి, త్రాగునీరు, యుసిడి, అవినీతికి చెందిన అంశాలపై ఫోన్ చేయండి**
**- కమిషనర్ డా.జి.సృజన**

విశాఖపట్నం : జివియంసికి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రజలు వాట్సప్, టెలిగ్రాంకు 9666909192 నెంబరుకు, టోల్‌ఫ్రీ నెంబరుఫోన్ 1800-4250-0009 కి ఫోన్ చేయాలని కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. ప్రజలకు ఎదురయ్యే పారిశుధ్యం, భూగర్భడ్రైనేజి త్రాగు నీటి సరఫరా, యుసిడి (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అవినీతికి చెందిన అంశాలపై వాట్సప్, టెలిగ్రాం, ఉచిత ఫోన్‌కాల్ చేసి పరిష్కరించుకోవచ్చునని ఆ ప్రకటనలో కోరారు.

# కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వి.యం.ఆర్.డి.ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసు



విశాఖపట్నం :వి.యం.ఆర్.డి.ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, జివియంసి కమిషనర్ డా.జి.సృజనను ఆమె ఛాంబర్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువ కప్పి, బోకెను అందజేశారు. కమి షనర్ డా.జి.సృజన అభినం దనలు, శుభా కాంక్షలు తెలిపారు. చైర్మన్ వెంట వై.యస్. ఆర్.సి.పి ప్రచార కార్యదర్శి జి.రవిరెడ్డి, వై.యస్. ఆర్.సి.పి నాయకులు బెహరా భాస్కరరావు, జగ్గుపిల్లి అప్పలరాజు, గుణశెట్టి శ్రీనివాస్, కాళ్ళ సూర్యప్రకాష్ తదితరులు హాజరైనారు.



మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా కొత్తరోడ్డులో వున్న శ్రీ కనకమహాలక్ష్మి ఆలయం మూసివేత

# నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా కృష్ణవేణి బాధ్యతలు



నర్సీపట్నం : నర్సీపట్నం నూతన మున్సిపల్ కమి షనర్‌గా కృష్ణవేణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గుంటూరులో కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తు నర్సీపట్నం మున్ని పల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నర్సీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపాలిటీకి అభివృద్ధికి కృషి చేయాలని, మున్ని పాలిటీలో సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్య క్రమంలో వైసిపి మాజీ కౌన్సిలర్లు తమరాన అప్పల నాయుడు, నాయకులు గొలుసు నర్సింహమూర్తి, భేతిరెడ్డి విజయత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### సిఆర్ పియఫ్ అర్హత సాధించిన
## వారు శిక్షణకు వెళ్లాలి
### అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్

అనంతగిరి : విశాఖ పట్నం జిల్లా ఎస్‌పి ఉత్తర్వులు మేరకు, ఎస్‌పి పాడేరు వారి ఆధ్వర్యములోపాడేరు యువ జన శిక్షణ కేంద్రము లో శిక్షణ తీసుకోని జత్రీా.ఖీ. ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులందరూఈనెల 18న మధ్యాహ్నం మూడు గంటలకు పాడేరు పోలీస్ స్టేషన్ వద్ద రిపోర్ట్ చేయవలెను. వీరికి వేపగుంట ౯జనందు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యములో 15 దినములు ప్రాథమిక శిక్షణ ఇవ్వబడుతుంది. అభ్యర్థులకు భోజన మరియు వసతి కల్పించబడుతుంది. మరియు కొంత మంది అభ్యర్థులు తమ ఫలితాలు నెట్ ద్వారా తెలుసుకుని అర్హత సాధించిన వారు కూడా పై శిక్షణ కు అర్హులు .కావున అర్హత సాధించిన అభ్యర్థులందరూ, ఈ అవకాశాన్ని ఉపయోగించు కొనుటకు తప్పని సరిగా హాజరు కావాలని అనంతగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# రోడ్డు చదును పనులతో హర్షం



రోడ్డును చదును చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నర్సీపట్నం : నర్సీపట్నం 27వ వార్డు అయ్యన్నకాలనీలోని అస్త వ్యస్తంగా ఉన్న రోడ్లను మంగళవారం మున్సిపల్ అధికారులు జేసిబి సాయంతో చదును చేసేందుకు శ్రీకారం చుట్టారు. అయ్యన్న కాలనీలోని వైసీపీ మహిళా కార్యకర్తలు కమల, ఈశ్వరి, మంగమ్మ, లక్ష్మి, లలిత, కాలనీ వాసులు ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకరగణేష్, నర్సీపట్నం మున్సిపల్ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణని కలిసి అయ్యన్న కాలనీ రోడ్ల పరిస్థితిని వివరించి రోడ్లను సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గణేష్ మున్సిపల్ అధికారులకు రోడ్లు చదును చేయాలంటూ ఆదేశించడంతో మంగళవారం కాలనీలో రోడ్లను జేసిబి సాయంతో చదును చేశారు. రోడ్ల చదును చేయడంతో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, మాజీ మాజీ కౌన్సిలర్ కోనేటి రామకృష్ణకు వైసిపి మహిళ కార్యకర్తలు, సహ చట్టం రాష్ట్ర కమిటీ సభ్యులు దొండా చిన్న అప్పా రావు, లక్ష్మణరావు, నరేష్, అయ్యన్న కాలనీవాసులు ధన్య వాదాలు తెలిపారు.

# 2700 మంది వాలెంటర్‌లకు ఇంటర్వ్యూలు



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్యామ్ సుందర్

చోడవరం : చోడవరం మండలంలోని గ్రామ వాలెంటీర్లుగా ధరఖాస్తు చేసు కున్న వారికి ఇప్పటి వరకు 2,700 మందికి గ్రామాల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి నట్లు స్థానిక ఎంపిడీవో ఎస్.డి. శ్యామ్ సుందర్ తెలిపారు స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో మంగళవారం విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి అభ్యర్దులకు ఇంట ర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 23 వరకు ఇంటర్వ్యూలు కొనసాగు తాయన్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీచే ఇంటర్వ్యూ జరుగుతుందని, షెడ్యూల్ ప్రకారంరోజుకు నాలుగు శ్లాట్‌లు ఇంటర్వ్యూ నిర్వ హిస్తున్నా మన్నారు. కొంత మంది అభ్య ర్థులకు సమా చారం అందక, అవగాహన లేకపోవడం వలన ఇంట ర్వ్యూకు హాజరుకాలేదని వారికి ఈ నెల 24 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని అభ్యర్దులు ఆందోళన చెందన వసరం లేదని పేర్కొన్నారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న సాయిబాబా ఆలయాలు



సబ్బవరం : సబ్బవరం మండలం లోని గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి .మంగళవారం మండలంలోని సబ్బవరం సాయిబాబా ఆలయంలో ఆలయ అర్చకులు కుమార్ పంతులు ఆధ్వర్యంలో జరిగింది. సాయిబాబా ఆలయంలో జనపరెడ్డి విభీషణరావు, దేవి దంపతుల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆరిపాక కాటా దగ్గర ఉన్న సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు సహస్రనామాలు, విష్ణు సహస్రనామాలు, పూజలు నిర్వహించారు. భక్తుల దర్శనం కోసం బారులు తీరారు. మధ్యాహ్నం 12 గంటలకు బాబా ఆలయం లో భారీ అన్నసమారాధన జరిగింది. ఆరిపాక సాయిబాబా ఆలయంలో వైసీపీ జిలా బసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, మళ్ళ. కోటేశ్వరరావు పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొటాన రాము మాట్లాడుతూ సాయి కీర్తనలు వలన మానసిక ప్రశాంతత, ఆరోగ్యం బాగుంటుందని అందరూ భక్తిభావం ను పెంపొందించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొటాన వెంకట రమణ, శరగడం రాము, బొడ్డేడ మహలక్ష్మి నాయుడు, శరగడం అప్పలనాయుడు, వడ్డాది అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి పూజలు



దేవరాపల్లి : గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని తెనుగుపూడి ,రైవాడ గ్రామంలోని షిర్డీ సాయి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు .రైవాడ జలాశయం దిగువనున్న షిర్డీ సాయి ఆలయంలో పూజలు నిర్వహించడానికి మండల నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో జలాశయం ప్రాంతం భక్తులతో కిటకిట లాడింది.

ఈ ఆలయంలో వై ఎస్ ఆర్ సి పి నాయకులు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కర్రి సత్యం, బురే బాబు రావు, అవుగడ్డ రాంమూర్తి నాయుడు, చల్లా తాతయ్యల, వి .రాము నాయుడు ప్రత్యేక పూజలు జరిపారు .వీరితో పాటు పలువురు భక్తులు పూజలు జరిపి ఆలయాభిరుద్ధికి విరాళాలు అందజేశారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ .ఐ పి .నర్సింహమూర్తి ,జి టి వి .సత్యనారయణ ,చల్లా నాయుడు ,జి వి .రమణ తదితరులు పాల్గొన్నారు.






# చోడవరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు
## భక్తులతో కిటకిటలాడిన షిర్డీసాయి ఆలయాలు



చోడవరంలో షిర్డీసాయిబాబాకు పూజలు నిర్వహిస్తున్న ఆకుల ఈశ్వరరావు తదితర భక్తులు

చోడవరం- చోడవరం పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో గురుపౌర్ణమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చోడవరం ఆర్.టి.సి. కాంప్లెక్సు సమీపంలోని షిర్డీసాయి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా బాబావారికి విశేష పూజలు, పాలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో ఆషాడ పౌర్ణమి సందర్భంగా పార్వతిదేవి అమ్మవారికి విశేష కుంకుమార్చనలు నిర్వహించి, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. చోడవరం నూరేళ్ళ స్పటికల్ షాపు యాజమన్యం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. షిర్డీసాయి విగ్రహానికి పూలమాల వేసి కాగడ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఈశ్వరరావు, సోంబాబు, వెంకటపతిరాజు, నూరేళ్ళ , లక్ష్మీజనార్దన్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మండలంలోని వెంకన్నపాలెం శివారు కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం షిర్డీసాయి ఆలయంలో స్వామి వారికి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. జుత్తాడ షిర్డీసాయి ఆలయం, గజపతినగరం అభయాంజనేయస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు.

### పైనంపాడు పంచాయతీలో
# ఉపాధి పనులు పరిశీలన



అనంతగిరి : అనంతగిరి మండలంలోని 2018 ఇది ఏప్రిల్ నెల నుంచి 2019 మార్చి వరకు జరిగిన ఉపాధి పనులను పరిశీలించమని అనంతగిరి ఎంపీడీవో ఏవి కుమార్ ఆదేశాల మేరకు ఈసీ పవన్ టెక్నికల్ అసిస్టెంట్లు పడిశెట్టి కొడలరావు పైనంపాడు పంచాయతీలో పర్యటించారు. పంచాయతీ పరిధిలో జరిగిన 36 పనులను పరిశీలించారు, టెర్ర సింగ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఈసీ పవన్ రెండు పనులు కొంతమేర తక్కువ జరిగినట్లు గుర్తించారు తక్షణమే ఆ పనులను పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ మే ట్లుకు ఆదేశించారు, మండలంలోని 24 పంచాయతీ లలో జరిగిన ఉపాధి పనులను పరిశీలించి ఎంపీడీవో కుమార్‌కు నివేదిక అందజేస్తామని ఈసీ పవన్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఈశ్వరమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు,


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/18-19/102**

1. ఎన్‌డి(వి) వద్ద ఒక సంవత్సర కాలం పాటు వెకార్స్ విభాగము కొరకు సి.నెం.66 యొక్క ఆటోమాటిక్ టెస్టు ఎక్విప్‌మెంటు(ఎటిఇ) మోడల్ క్యూఎంఎఎక్స్ క్యూటి 2256-640 పిఎక్స్ఐ కొరకు సమగ్ర నిర్వహణ కాంట్రాక్టుపై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,82,200/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **27 జూలై 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0094/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను

## సంపాదకీయం

### జయాపజయములు!

ఒక్కోసారి గెలుపు ఓటమికి మధ్య రెప్పపాటు తేడా కూడా ఉండదు. క్రికెట్ ప్రపంచకప్ తుదిపోరు చూసిన తర్వాత జయాపజయాలు ఒక్కోసారి మన చేతిలో ఉండవనే తాత్విక భావన కలుగుతుంది. ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్ల మధ్య హోరాహోరీ పోరు ఎంత ఉద్వేగభరితంగా సాగింది! ఎవరు విజేతలో ఎవరు పరాజితులో తేల్చడం కష్టమైంది. సూపర్ ఓవర్ కూడా టై కావడంతో ఎక్కువ బౌండరీల నిబంధన ప్రకారం ఇంగ్లండ్ గెలిచినట్టు ప్రకటించారే కానీ, నిజానికి న్యూజిలాండ్ ఓడిపోలేదు. న్యూజిలాండ్ జట్టుకు ఆ దేశ ప్రజలే కాదు, ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులు మనసులో జేజేలే పలుకుతున్నారు. అతి కష్టం మీద సెమీ ఫైనల్‌కు చేరుకున్న న్యూజిలాండ్ జట్టు ఆ తరువాత అత్యంత ప్రతిభావంతంగా ఆడింది. భారత్ జట్టును ఎంతగా కట్టడి చేసిందంటే, ఒక దశలో ఓటమి కూడా అత్యంత అవమానకరంగా ఉంటుందనిపించింది. ఇక ఇంగ్లం డ్-న్యూజిలాండ్ మ్యాచ్ టై కావడమే ఒక విచిత్రం. మళ్లా సూపర్ ఓవర్ టై కావడం మరింత ఆశ్చర్యకరం. ఇది రెండు జట్ల ఆటగాళ్ళు తమ శక్తినంతా కూడదీసుకొని ఆడిన ఫలితం! విజయాన్ని ఇరువురికి చెరి సమానంగా ఇవ్వాల్సింది. కానీ ఎవరో ఒకరే విజేతగా ఉండాలె కనుక నిబంధనల ప్రకారం నిర్ణయించారు. ఇరుపక్షాలు సమానంగా ఉన్నప్పుడు నాణేన్ని ఎగరేసి తేల్చ డం కన్నా ఏదో ఒక నిబంధన ప్రకారం నిర్ణయించడం మంచిదే. కానీ బౌండరీల ఆధారంగా నిర్ణయించడమనేది క్రీడాభిమానులు ఆమోదించలేకపోతున్నారు. తీర్పు ఓడిపోయిన వారు కూడా న్యాయం జరిగిందని అంగీకరించేంత న్యాయబద్ధంగా ఉండాలె.

ఏ జట్టు గెలిచినా క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలే తప్ప ఒక దేశం మీద గెలుపు సాధించడమే గొప్పతనమనే భావన సరైంది కాదు. క్రీడాభిమానులు కూడా ఆట పట్ల అభిమానం కలిగి ఉండాలే తప్ప దేశాల మధ్య ఆటలపోటీలను యుద్ధాల మాదిరిగా భావించకూడదు. ఆటల ద్వారా దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గి స్నేహ సంబంధాలు నెలకొనాలె. క్రీడల లక్ష్యమే ప్రపంచదేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంచడం.

కానీ బౌండరీల కన్నా కనీసం వికెట్ల ఆధారంగా నిర్ణయించినా బాగుండేదనే అభిప్రాయమూ వ్యక్తమవుతున్నది. అనేక ఆంతరంగిక, అంతర్జాతీయ కారణాలు ఇంగ్లండ్ ప్రజల్లో ఆత్మన్యూనతను పెంచుతున్న కాలమిది. క్రికెట్‌కు పుట్టినిల్లయిన ఇంగ్లండ్‌లో నే ఈ ఆట ప్రభ కోల్పోతున్న దశ లో ఈ గెలుపు లభించింది. ఈ గెలుపు క్రికెట్ క్రీడకు ఊపునివ్వడమే కాదు, ఇంగ్లండ్ ప్రజలలోనూ జాతీయాభిమానాన్ని ఉప్పొంగించింది. ప్రపంచకప్ ప్రారంభమైన నాటినుంచి ఇంగ్లం డ్ విజయం సాధించడం ఇదే మొదటిసారి. ఎప్పటినుంచో వెంటాడుతున్న ఈ కలను నిజం చేయడంలో కీలక పాత్ర పోషించిన క్రీడాకారుడు బెన్ స్టోక్స్. ఇక ఇంగ్లండ్ పని అయిపోయింది అనుకున్న సమయంలో చివరి ఓవర్‌లో 3 బంతులకు 9 పరుగులు చేయాల్సిన స్థితితో స్టోక్స్ చాలా సంయమనంతో ఆడటం వల్ల మ్యాచ్ టై అయింది. ఆ తరువాత సూపర్ ఓవర్‌లోనూ స్టోక్సే కీలక పాత్రధారి. ఫైనల్‌లో ఇంగ్లండ్‌తో తలపడిన న్యూజిలాండే బెన్‌స్టోక్స్ మాతృదేశం కావడం యాదృచ్ఛికం. బెన్‌స్టోక్స్ చిన్నతనంలోనే వారి కుటుంబం ఇంగ్లండ్‌కు వలసవచ్చింది. వలస వచ్చిన ఆ వజ్రమే ఇం గ్లండ్‌ను విశ్వవిజేతగా నిలిపాడు. అట్లనే సూప ర్ ఓవర్‌లో న్యూజిలాండ్‌ను కట్టడిచేసిన జోఫ్రా ఆర్చర్‌ది కూడా కరీబియన్ దీవుల్లోని బార్బడోస్. ఈ ఇద్దరు ఆటగాళ్ళే ఇంగ్లండ్‌కు చిరస్మరణీయమైన విజయంలో ప్రముఖ పాత్ర పోషించడం గమనార్హం. ఈ ప్రపంచకప్ సెమీస్‌లో భారత్ న్యూజిలాండ్ మ్యాచ్, ఫైనల్‌లో ఇంగ్లండ్, న్యూజిలాండ్ మ్యాచ్ థ్రిల్లర్ సినిమాలను తలపించాయి. ప్రతి క్షణం ఏం జరుగుతుందా అన్న ఉత్కంఠ లార్డ్స్ స్టేడియంలో ప్రత్యక్షంగా చూస్తున్న వారిని, టీవీల ముందు కూర్చున్న కోట్లాదిమందిని కదలకుండా చేసింది.

భారత్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ మొదలైన జట్లు ఏ స్థానంలో ఉన్నా ఆడిన తీరు ప్రశంసనీయం. ఆటను ఆస్వాదించడానికి జయాపజయాలతో సంబంధం లేదు. ఒక మంచి ఆటతీరు చూసి ప్రజలు ఆనందిస్తారు, ఉద్వేగాలను పంచుకుంటారనడానికి ఈ ప్రపంచకప్ క్రీడ లే నిదర్శనం. ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఒక్క గెలుపునూ అందుకోలేకపోవచ్చు. కానీ వారు ఆటతీరుతో దేశ సరిహద్దులతో నిమిత్తం లేకుండా క్రీడాభిమానుల మనుసులు దోచుకున్నారు. అత్యంత తీవ్ర సంక్షోభంలో ఉన్న ఒక దేశం నుంచి ఒక మేలైన జట్టు ఏర్పడటమే గొప్ప విషయం. పాకిస్థాన్‌లో కాందిశీకులుగా బతుకుతూ అక్కడి యువకులతో, పునరావాస శిబిరాల్లో కూడి క్రికెట్ నేర్చుకున్న పిల్లగాళ్ళు... తమ దేశంలో సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా అక్కడి మైదానాల్లో కూడా ఆడలేని పరిస్థితి! జాతీయ పోటీలు కూడా విదేశీ మైదానాలలో ఆడవలసిందే. మొదట క్రికెట్‌ను నిషేధించిన తాలిబన్లు కూడా వీరి ఆటతీరు సాధించిన ప్రజామోదంతో నిషేధాన్ని ఎత్తివేయవలసి వచ్చింది. అయినా దేశంలో క్రికెట్ ఆడటమంటే యుద్ధానికి దిగినట్టే.

## నర్సీపట్నంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు


సాయిబాబాని దర్శించుకుంటున్న భక్తులు

నర్సీపట్నం : నర్సీపట్నంలో మంగళవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. నర్సీపట్నం షిర్డిసాయిబాబా ఆలయంలో షిరిడి సాయి సేవా సమాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం 5.15 నిమిషాల నుండి బాబాకు కాగడ హారతి, 6.15 నిమిషాలకు నిత్య పూజ, నిత్య హోమం, ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు, 12 గంటలకు హారతి అనంతరం భారీ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భారీగా భక్తులు తరలి వచ్చి షిరిడి సాయి బాబా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 3 గంటలకు షిర్డి సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని మేళ తాళాలు, భజనలు, సన్నాయి వాయిద్యాలతో పల్లకిలో నర్సీపట్నం పురవీధుల్లో ఊరేగించారు. ఊరేగింపుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం షిరిడి సాయి బాబా సేవా సమాజ్ ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఒక్క మిస్ట్ కాల్‌తో బీజేపీ సభ్యత్వ నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న లక్కోజు విక్రమ్

నాతవరం : ఒక్క మిస్ట్ కాల్‌తో బిజెపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని బిజెపి సభ్యత్వ సహ ప్రముఖ్ లక్కోజు విక్రమ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నాతవరంలో సంఘటన్ 2019 పర్వ్ కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ బిజెపి సభ్యులు కండి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. 898080 8080కి మిస్ట్ కాల్ ఇచ్చి సభ్యులుగా చేరాలన్నారు. మండలానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 2 వేల గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు ఎటువంటి గ్యాస్ కనెక్షన్ తీసుకోలేని కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. తెలుపు రేషన్ కార్డుతో పాటు ఆధార్ కార్డు, రెండు పాస్ ఫొటోలతో దగ్గరలో ఉన్న గ్యాస్ డీలర్‌ను సంప్ర దిస్తే ఎటువంటి డబ్బులు చెల్లించ కుండా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పొందవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ గొంప సత్య నారాయణ, కిసాన్ మోర్చ అధ్యక్షుడు పొలుపర్తి సూరిబాబు, కార్యదర్శి వానపల్లి భవాని, రుషి, చింతకాయల చిట్టిబాబు పాల్గొన్నారు.

## తుమ్మానవలస సాయిబాబా మందిరములో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలోని కాశీపట్నం పంచాయతీలో తుమ్మానువలస గ్రామంలో, షిరిడి సాయి బాబా మందిరంలో గురు పౌర్ణమిను పురస్కరించుకొని ఉదయం 6 గంటల నుంచి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో అభిషేకాలు దర్శనాలు జరిగాయి. ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు కార్యక్రమాలకు చుట్టు పక్కల పంచాయతీల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. అనంతరం సుమారు వెయ్యి మందికి అన్న సమారాధన జరిగింది భక్తులకు ఎటువంటి అసౌకర్యం గురికాకుండా షిరిడి సాయి కమిటీ సభ్యులు, సాయి, లక్ష్మణ్ రావు, సత్యనారాయణ, శిరగం దేవుడు, వి.రమణ, కొల్లా రామారావు, గొప్పు మహేష్, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## పాఠశాల మరమ్మత్తులపై అధికారులకు నివేదిక

### గొలుగొండ ఎంఇఒ అమృతకుమార్


కూలడానికి సిద్దంగా ఉన్న గోడను పరిశీలిస్తున్న ఎంఇఒ

గొలుగొండ : గొలుగొండ మండలంలో శిథిలమైన పాఠశాల భవనాలు తక్షణమే మరమ్మత్తులు చేసేందుకు మండల పరిషత్ నిధులు లేక జాతీయ ఉపాధి హామీ నిధులు జోడించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టే విధంగా ప్రతిపాదనలు చేశామని గొలుగొండ మండల విద్యాశాఖాధికారి టి.అమృతకుమార్ తెలిపారు. మంగళవారం కృష్ణదేవిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన విధానం, మధ్యాహ్న భోజన అమలు తీరుతో పాటు అక్కడ ఉన్న వసతుల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా అక్కడ రక్షణ గోడ కూలిపోయే దిశగా ఉన్నట్లు గుర్తించారు. ఈ రక్షణ గోడ తొలగించి నూతనంగా నిర్మించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజే నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు వీరమాంబ, ఎంఎస్ కోఆర్డినేటర్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుకు సన్మానం

యలమంచిలి రూరల్ : ప్రజలకు సేవలు అందించే ఉద్యోగులకు ఎనలేని గుర్తింపు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ బాలాజీప్రసాద్ అన్నారు. స్థానిక ప్రజారోగ్యశాఖ గ్యారేజీ వద్ద రాజాం మున్సిపాలిటీకి బదిలీపై వెళుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావుకు సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా సేవలందించాలన్నారు. అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పట్నాయక్, మేనేజర్ అప్పారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సమకాలీనం

### 'నిస్వార్థ జీవనం'

ఎల్లలు లేకుండా పోతున్న మానవుల స్వార్థం
ఈ సృష్టిలో వున్న ప్రతీ వస్తువునూ
తానే పూర్తిగా అనుభవించాలన్న స్వార్థం
డబ్బు సంపాదన కోసం కష్టిస్తూ
సంపాదించిన డబ్బును అనుభవించక
ఆస్తులు, అంతస్తుల రూపంలో కూడబెట్టి
జీవితపు చరమాంకంలో దాయాదులకు అర్పణం
ధనార్జనలో మానవ సంబంధాలన్నీ దూరం
మమతానురాగాలకు, ఆప్యాయతానుభవాలకు లేదు స్థానం
స్వార్థ చింతన విషం కంటే ప్రమాదపూరితం
మానవులను అథ:పాతాళానికి క్రుంగదీయును
ఒక్క విషపు చుక్క కడివెడు పాలను విరుచునట్లు
ఒక్క స్వార్థపు ఆలోచన ప్రశాంతంగా వుండే మనస్సును
కల్లోల భరితం, అతలాకుతలం చేయును
నిస్వార్థ జీవనమే అందమైన జీవితానికి సోపానం

...కవితా రచయిత
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## భూ రికార్డుల నిర్వహణకు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేయాలి

విశాఖపట్నం : గ్రామాల్లో భూములు అన్యాక్రాంతం కాకుండా, పంటభూములు బీడు భూములు గా మర్చి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పటిష్ట వ్యవస్థ రూపొందించాలని హ్యూమన్ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ అన్నారు. జీవీఎంసీ దరి హెచ్ఆర్సీ కార్యలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువులు, పంట కాలువలు, గెడ్డలు వంటివి ఆక్రమించకుండా భూ రికార్డుల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలనీ కోరారు. గతంలో వుండే జమ బందీ వ్యవస్థ మాదిరి గ్రామస్థాయిలో సచివాలయాల్లో ఏర్పాటు చేయాలనీ కోరారు.

## రద్దు చేసిన డాక్యుమెంట్లను పునరుద్ధరించాలి

విశాఖపట్నం : ఉదయభాను అసోసియేట్స్ కు చెందిన అగ్రిమెంటు టు సెల్ పవర్ ఆఫ్ అటార్నీ మూడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను చట్ట విరుద్ధంగా గతంలో జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్ గా పనిచేసిన దామోదర్ ఏకపక్షంగా రద్దు పరచడం అన్యాయమని, డాక్యుమెంట్ల రద్దుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అతిక్రమించారని దీనిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ సంస్థ మేనేజింగ్ పార్టనర్ కటారి రామరావు డిమాండ్ చేశారు. మంగళవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2010 లో స్టేట్ గవర్నమెంటు గెజిటెడ్ ఆఫీసర్స్ బిల్డింగ్ సొసైటీ తమ సంస్థ తో ఒప్పంద రిజిస్ట్రేషన్ చేసుకుందన్నారు. ఈ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సదరు సొసైటీ ఆరో అదనపు జిల్లా కోర్టులో 2012లో కేసు దాఖలు చేసిందన్నారు. కేసు ఇంకా విచారణ కొనసాగుతుండగా విశాఖ జాయింట్ సబ్ రిజిస్టర్ - 1 జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాలనుసారం అసలు విషయం తెలుసుకోకుండా డాక్యుమెంట్లను సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా గౌరవించకుండా జిల్లా రిజిస్టర్ గా పనిచేసిన దామోదర్ చట్టవిరుద్ధమైన ఆదేశాలు జారీ చేశారని దీనిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

### భాజపా బలాన్ని చాటుదాం : మాజీ మంత్రి డీకే అరుణ

మిరుదొడ్డి: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో నీతిమంతమైన, సమర్థమైన పాలన అందిస్తున్న భాజపాకు రాష్ట్రంలో రోజు రోజుకు ఆదరణ పెరుగు తోందని మాజీ మంత్రి డీకే అరుణ పేర్కొ న్నారు. మిరుదొడ్డి సీతారామ చంద్ర స్వామి కల్యాణ మండప ఆవరణలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావుతో కలిసి ఆమె ప్రారంభించారు. భాజపా శ్రేణులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ఆమె పూజలు చేసి మొక్కు నాటారు. అనంతరం ఆమె మహిళలకు సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో అన్ని పార్టీల కంటే భాజపాలో అధిక సభ్యత్వాలు ఉన్నా యన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో భాజపాకు ఆదరణ మరింత లభిస్తోందన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి సైనికుల్లా కృషి చేయాలన్నారు. ఈ నెల 6 నుంచి ఆగస్టు 11 వరకు దేశవ్యాప్తంగా భాజపా సభ్యత్వ నమోదు కార్య క్రమం కొనసాగుతోందన్నారు. భాజపా అభిమానులు 898080 8080 నంబరుకు మిస్డ్‌కాల్ చేసి సభ్యత్వాన్ని పొందా లన్నారు. అత్యధిక సభ్యత్వాలతో భాజపా బలాన్ని చాటుదా మన్నారు. ఎన్నికల్లో తెరాస ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన చివరి వ్యక్తికి లబ్ధి చేకూరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



గాజువాక: వాహన దారులు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవనిఇంచార్జ్ ఆర్‌టోఓ అధికారి ఆర్.సిహెచ్. శ్రీనివాస్ హెచ్చరిచ్చారు. సోమవారం అగనంపూడి ఆర్‌టిఓ కార్యాలయంలో ఆయనను గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి కుమారుడు వైకాపా నేత తిప్పల వంశీరెడ్డి మర్యాదపూర్వకంగాకలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన దాదాపు అన్ని పనులు ఆన్‌లైన్‌లోనే చేసుకోవచ్చునని, కొన్ని పనులకు మాత్రం ఆర్‌టిఏ కార్యాలయానికి రావలసివుంటుందని ముఖ్యంగా ఎల్ఎల్ఆర్‌లు, శాశ్వత వాహన లైసెన్స్, వాహనాల ఫిట్‌నెస్ తదితర వాటికి కార్యాలయంలో నిర్వహించడం జరగుతుందని తెలిపారు. పారదర్శకపాలన అందించడమే ధ్యేయంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది వచ్చిన తనను సంప్రదించాలని, సంబంధిత అధికారులకు సమస్యలను బదిలీచేసి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.వి.ఐ అధికారులు కె.శిరీష, యం.ఎస్.వి.ప్రకాష్, ఏ.ఓ.సూర్యపాల్, జి.ఎస్.ఎల్.యం.దేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెచ్‌పిసియల్ విశాఖ రిఫైనరీ 45వ ఫౌండేషన్ డే



గాజువాక: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ (విశాఖ రిఫైనరీ) ఆధ్వర్యంలో తమ సంస్థ 45వ ఫౌండేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. సోమవారం సంస్థ ఫౌండేషన్ డే ని పురస్కరించుకొని పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహించింది. సంస్థలో రోటరీ బ్లడ్ బ్యాంక్ సమన్వయంతో రక్తదాన శిభిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్‌రాజ్ ప్రారంభించారు. వాల్తేర్ పార్క్‌లోని హెచ్‌పిసియల్ హౌసింగ్ కాలనీలో మరో రక్తదాన శిభిరాన్ని, అక్కయ్యపాలెం సమీపంలోని ప్రియదర్శిని వృద్ధాప్య గృహంలో మెగా మెడికల్ క్యాంప్, ఐ చెక్అప్ క్యాంప్, అడవివరం సమీపంలో ఉద్యోగుల భాగస్వామ్యంతో ఎఎమ్‌జి లెప్రసీ కాలనీలో నివాసితులకు ఆహార పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందధర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సంస్థ సియస్ఆర్ కార్యక్రమాలలో భాగంగా పరిసరప్రాంత వాసులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని , ముఖ్యంగా విద్య, వైద్యరంగాలకు ప్రాదాన్యతనిస్తుందని అన్నారు. సంస్థ ప్రగతి పథంలో దూసుకుపోతుందని, నేటికి 45వసంతాలు పూర్తిచేసుకుందని అన్నారు. ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో సంస్థ ముందుకు పోతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పి.వీరభద్రరావు,వై.శ్రీరాములు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొండపర్తిలో గురుపౌర్ణమి వేడుకలు



విశాఖపట్నం: స్థానిక దొండపర్తి బ్రిడ్జి వద్ద శ్రీ సంపత్ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు గావించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాలకి సోమనాయుడు, పాలికి వెంకటరమణ, మునస సత్యనారాయణ, బాడితయాని శ్రీను, పాలికి చలం, సత్యనారాయణ, అప్పలరాజు, మహేష్, నూకరాజు, రమేష్, రాజు, బుజ్జి, నాగరాజు, అప్పారావు, మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.






27వవార్డు భీమ్‌నగర్‌లో ఉన్న శ్రీ శివసాయి ధ్యానమందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, కనకరాజు, నాని, శ్రీను, రాజు, సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్.జగన్ ప్రవేశపెట్టిన జగన్ అన్న (అమ్మఒడి) గురించి హర్షము వ్యక్తం చేస్తూ ర్యాలీ

విశాఖపట్నం : ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహనరెడ్డిని చూసైనా ప్రతిపక్షనేత చంద్రబాబు బుద్ధి తెచ్చుకోవాలని వై.యస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగం, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి. కాంతారావు మంగళవారం జి.వి.ఎం.సి గాంధీ విగ్రహానికి పూలదండ వేసి అనంతరం అక్కడ నుంచి డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయటం జరిగింది. అనంతరం ర్యాలీని ఉద్దేశించి బి. కాంతారావు మీడియాతో మాట్లాడుతూ వై.యస్. జగన్ సారథ్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశానికే ఆదర్శమన్నారు. నవరత్నాలను అమలుచేసేలా రైతులు, మహిళలు, ముఖ్యంగా విద్యార్థులు, నిరోద్యుగులు, యువతకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో తీసుకెళ్లే విధముగా బడ్జెట్ రూపొందించారని చెప్పారు. 2014 ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం లేదా రూ 2000/-లు నిరుద్యోగ భృతి ఇస్తానని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చి ఎన్నికలకు కేవలం మూడు నెలల ముందు ముష్టివేసినట్లు కేవలం రూ 1000/- లు మాత్రమే నిరుద్యోగ భృతి ఇచ్చి నిరుద్యోగులను వంచించారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి, ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి రాష్ట్రాన్ని నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. కాని వై.యస్.జగన్ మోహనరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఆశా వర్కర్ ల వేతనాన్ని రూ 10,000/- లకు పెంచారని, అంగన్వాడీలకు, హోంగార్డులకు, పరిశుధ్యకార్మికులు, యానిమేటర్లకు జీతాలు భారీగా పెంచారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు 27% ఐ.ఆర్. ప్రకటించి అమలు చేస్తున్నారు. ఇవియేగాక వాలంటీర్లు, గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాల పేరిట కొన్ని లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. అందుకు తగ్గట్టుగా బడ్జెట్ లో కేటాయింపులు కూడా చేశారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధముగా నబశ్;అమ్మఒడినబశ్; లాంటి అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు గత 2018 నుండి మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టి, ఒక విద్యార్థికి రోజుకు కేవలం రూ 5.50 పై లు చొప్పున ఏడాదికి రూ 2000/- లు ఖర్చుపెట్టి నాణ్యత లేని భోజనం అందించారని చెప్పారు. కాని వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు అమ్మఒడి పథకాన్ని ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా వర్తింపజేస్తామని ఎన్నికలో చెప్పకపోయినా, దాన్ని అమలుచేసేందుకు సిద్ధమయ్యారని, దీని వల్ల రూ 15000/- లు అందివ్వటం ద్వారా నాణ్యమైన



పౌష్టికాహారం తీసుకొనేందుకు అవకాశం కల్పించారన్నారు. చంద్రబాబు ఖర్చుపెడుతున్న రూ 2000/- లకు వై.యస్.జగన్ ఇస్తున్న రూ 15000/- లు ఎన్నో రేట్లు ఎక్కువన్నారు. దీనిపై కూడా చంద్రబాబు రాదంతం చేయాలని చూడడం దారుణమన్నారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు వాస్తవాలను గమనించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి. కాంతారావు,శాఖ అధ్యక్షులు బి. మోహన్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు ఎమ్. కళ్యాణ్, ఆర్. ప్రభాకర్ నాయుడు, ధీరజ్, విద్యార్థి నాయకులు సుదీర్ పాల్, క్రాంతి కిరణ్, రామకృష్ణ, ప్రసాద్, నవీన్, భరత్, నిషేక్, సంజయ్, నాయుడు, వెంకటేష్, విజయ్ కృష్ణ , త్రినాథ్, కుమార్ మరియు వేలమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పరవాడలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో మంగళవారము గురుపౌర్ణమిసందర్భంగా సమరసతాసేవాపౌండేషన్ అద్వర్యంలో రామాలయంలో గల సాయిబాబాకు ప్రత్యేకపూజలుచేసారు. మండలములో గల భక్తులుఅందరూ రామాలయంవద్దగల బాబాకూ పూజలుచేసారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ చుక్కసన్యాశిరావు, పైలపోతినాయుడు(పెద్దింటి), గెడ్డంఉమ, సమరసతా సేవా పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా వుండాలి

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్‌సి సెల్ సంయుక్త కార్యదర్శి తాళ్ళూరి శరత్‌చంద్ర

విశాఖపట్నం : తాళ్ళూరి శరత్ చంద్ర అను నేను రాష్ట్ర ఎస్‌సి సెల్ సంయుక్త కార్యదర్శి వైఎస్సార్ సీపీ మరియు నా మిత్ర బృందం సోమవారం సాయంత్రం 5 గంటలు నుండి మంగళవారం ఉదయం 7 గంటల వరకు నృసింహ స్వామి కొండచుట్టూ గిరి ప్రదర్శన పాదరక్షకులు లేకుండా నడవడం జరిగింది.

మాట తప్పని, మడమ తిప్పని రాజన్న ముద్దుబిడ్డ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాలనలో...



ఈ రాష్ట్రం సుభిక్షంగా వుండాలని, బడుగు, బలహీన వర్గాలు, వానలు కురిసి రైతన్న సుభిక్షంగా వుండాలని గిరి ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడలి వెరి, నామాల రాజశేఖర్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడిపై తల్లి ఫిర్యాదు



అనకాపల్లి : కన్న కొడుకే తనపై దౌర్జన్యానికి దిగి ఇంట్లో నుంచి బయటకు గెంటేసాడని మండలంలోని ఎరుకువానిపాలెం గ్రామానికి చెందిన మంత్రి సన్యాసమ్మ మంగళవారం రూరల్ ఎస్ఐ రామక ృష్ణారావుకు ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం భర్త, మనవడితో కలిసి సొంత ఇంట్లో నివసిస్తోంది. తమ ఆలనపాలన చూస్తున్నందుకు గాను ఇంటిని మనవడికి ఇచ్చింది. దానిని వ్యతిరేకిస్తూ కోర్టులో కేసు వేశాడు. ప్రస్తుతం కేసు విచారణలో ఉంది. అయితే ఇంతలోనే మంగళవారం తల్లి, తండ్రిని ఇంట్లో నుంచి బయటకు గెంటేసి ఇంటికి తాళం వేయడంతో పోలీసులను ఆశ్రయించినట్టు ఆమె తెలిపింది.



అక్రమ డెప్యూటేషన్లను నిలుపుదల చేయాలని పీఓకి వినతి పత్రం అందజేసిన భారత గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడా సింహాద్రి, ప్రధాన కార్యదర్శి యస్.సింహాచలం, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.శేషాద్రి, లకే రాంబాబు మజ్జి, జి.రవి తదితరులు పాల్గొన్నారు.



16వ వార్డ్ పరిధిలో గల శివాజిపాలెం సాయిబాబా ఆలయం వద్ద మంగళవారం శ్రీ కృష్ణా సేవా సంఘం ఆధ్వర్యంలో గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్న సమారాధన కార్యక్రమం లో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ గారి చేతుల మీదుగా అన్నసమారాధన కౌంటర్ ప్రారంభించారు. భక్తులకు కొంత సేపు అన్న ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో వైసీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పీతల మహేష్,ఆలయ సంఘం సభ్యులు దువ్వి రాజు , సారిపల్లి శ్రీను, పీతల పోలారావు, దువ్వి ప్రవీణ్ , నంద రమేష్ మరియు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# గ్రామ వలంటీర్ల ఇంటర్వ్యూకు 35 మంది గైర్హాజరు

గొలుగొండ : మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వలంటరీ ఇంటర్వ్యూలు మంగళవారం కూడా ప్రశాంతంగా కొనసాగాయి. మంగళవారం ఇంటర్వ్యూలకు పప్పుశెట్టిపాలెం, జోగుంపేట, పాత కేడిపేట పంచాయతీల నుంచి 120 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 82 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మిగిలిన 38 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూల కార్యక్రమంలో ఎంపిడిఒ డేవిడ్ రాజు, ఇఒపిఆర్‌డి ఎస్.ప్రభాకర్, వ్యవసాయ అధికారి మధుసూదనరావు, కేడిపేట హైస్కూల్ హెచ్‌ఎం ఆకుల కుమారి, జోగంపేట హై స్కూల్ హెచ్‌ఎం మూర్తిలతో పాటుగా పలువురు కార్యదర్శులు , అధికారులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా సాయినాధునికి ప్రత్యేక పూజలు

విజయనగరం: గురుపౌర్ణిమి సందర్భంగా మంగళవారం స్థానికంగా ఉన్న పలుదేవాలయాలు ప్రత్యేక పూజలతో కళకళలాడాయి. రింగ్‌రోడ్ గెడ్డవీధిలోని శ్రీఉమాలింగేశ్వ రాలయం... షిడ్డిసాయి మందిరంలో స్వామి వారికి అర్చకులు తరణిగంటి సంతోస్ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే న్యూపూర్ణ దగ్గర ఆలయంలో భక్తులు స్వామివారి దర్శనార్థం వేలాదిగా తరలి వచ్చారు. స్థానిక పాతబస్టాండ్‌లో దగ్గర కీ.శ లింగం భోగేశ్వరరావు నిర్మించిన షిడ్డిసాయి ఆలయంలో కులుంబీకులు లింగం రవీంద్రబాబు(రవిబాబు) దంపతులు ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ గావించారు. స్థానిక రింగ్‌రోడ్ పెట్రోల్‌బంక్ వద్ద (పాత సిటీకేబుల్ కార్యాలయం) దగ్గర షిడ్డిసాయి ఆలయంలో స్వామివారు ప్రత్యేక పూజలు అందుకున్నారు. గురుపౌర్ణిమి సందర్భంగా స్థానిక బాబామెట్టలోని హజరత్ ఖాదర్ వలి బాబా(ర.అ) వారి దర్బార్,,దర్గాలో కూడా అనేకమంది భక్తులు గురుదర్శనార్థం విచ్చేసి ప్రసాదాలు సమర్పించారు.

# ఉచిత గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

కోటవురట్ల : దారిద్రరేఖకు దిగువున ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌ను అందజేస్తోందని ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీరాజగోపాల ఇండేన్ గ్రామీణ్ విత్రక్ యాజమాన్యం ఓ ప్రకటనలో పేర్కొంది. తెల్ల రేషన్ కార్డు కలిగి, గతంలో ఎటువంటి గ్యాస్ కనెక్షన్ లేనివారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ పొందాలనుకునేవారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొచ్చి కోటవురట్లలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో అందివ్వాలని కోరారు. అర్హులకు ఉచితంగానే గ్యాస్ కనెక్షన్‌తో పాటు గ్యాస్‌తో కూడిన సిలెండర్, రెగ్యులేటర్‌ను ఉచితంగా అందిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# అర్జీదారులకు హెల్ప్ డెస్క్‌లు

విజయనగరం: ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు సహాయపడేందుకు అర్జీలు రాసేందుకు డిఆర్‌ఓ కార్యలయంలో దగ్గర ఆరు హెల్పడెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. మండలాలో& పరిష్కారానికి అవకాశం లేనిని మాత్రమే జిల్లా స్థాయి అధికారులకు తెలపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన వసతులు, భూమి..ఇళ్ళ నిర్మాణాలకు కావలసిన ఇసుక తదితర అంశాలపై జిల్లా యంత్రంగంతో ముఖ్యమంత్రి మాట్లాడారని తగిన నివేదికలు తయారు చేస్తున్నామని తెలిపారు.

# బాలలహక్కుల బాధ్యత అందరిపై ఉంది : జేసీ-2

విజయనగరం: అభం శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న లైంగికదాడుల నుంచి వారిని కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జాయింట్ కలెక్టర్-2 జె.సీతారామారావు అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో పారా సంస్థ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ రూపొందించిన “బాలికలపై లైంగిక వేధింపులను అరికడదాం’ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేసి పోక్ష చట్టంపై అవగాహన కల్గించాలని ఆయన ఆదేశించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పి.చిట్టిబాబు మాట్లాడుతూ పిల్లలందరూ రక్షణ పొందే హక్కు ఉందని అవసరమైతే 1098 కి ఫోన్ చేసి పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, నిర్భంధాలు నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో బాలల హక్కల క్లబ్, పోలీస& స్టేషన్ల పరిధిలో చిల్డ్రన్ పోలీస్ కేడేల్‌ఎస ప్రారంభించాలని సూచించారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

## - బాలికా విద్యకు ప్రాధాన్యం : కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి



కాకినాడ : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యా భ్యాసం ద్వారా భవిష్యత్తుకు పునాదులు వేయవచ్చని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శాలిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు దుర్గసోము ప్రసాద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు అందరూ విద్యనభ్యసించాలని, బాలికలు విద్య పట్ల ఆసక్తి చూపి అన్ని రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. మహిళలు విద్యనభ్యసించడం ద్వారా ఆ కుటుంబం అంతా బాగుపడుతుందని, విద్య ద్వారా వికాసం కలుగు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను ప్రోత్సహించడానికి అమ్మఒడి పథకాన్ని త్వరలో అమలు చేయనుందని, ఈ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు విద్యావకాశాలు మెరుగు పడతాయన్నారు. అదేవిధంగా ప్రతీ పాఠశాలలో 5వ తరగతిలోపు విద్యార్థులకు శనివారం ‘నో బ్యాగ్ డే’ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల కలిగి విద్యలో రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సేవాభావంతో పాఠశాల విద్యార్థినులకు పుస్తకాల పంపిణీకి ముందుకు వచ్చిన సోము దుర్గాప్రసాద్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఇటువంటి సేవా సంస్థలు సహకారం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సేవాసంస్థలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దుర్గ సోముప్రసాద్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సోముప్రసాద్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వైద్య, విద్యా రంగాల్లో సహకారం అందించడానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. బాలికా విద్య ప్రోత్సాహంలో భాగంగా శాలిపేట ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీని చేపట్టామన్నారు. ఈ సందర్భంగా 1350మంది విద్యార్థినులకు నోటు పుస్తకాలను కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి, సోము దుర్గాప్రసాద్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమీషనర్ సిహెచ్.నాగనరసింహరావు, సమాచార శాఖ ఉప సంచాలకులు ఎం.ఫ్రాన్సిస్, వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు ద్వారంపూడి వీరభద్రా రెడ్డి, బాలా త్రిపుర సుందరి ఆలయ కమిటీ ఛైర్మన్ పెద్ది రత్నాజీ, సోము దుర్గాప్రసాద్ ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలు రాజ్‌కుమార్, స్వాతి, శాలిపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.సుబ్బలక్ష్మి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం లేకుంటే దేవాదాయశాఖకు కినుకు



విజయనగరం: ఎంతో చారిత్రక ప్రాముఖ్యత కల్గిన స్థానిక వ్యాసన్నారాయణ మెట్ట ఎప్పుడూ పర్యాటలకులతో శోభిల్లుతుంది. అయితే అక్కడ ఉన్న దేవాలయాలను సందర్శించేందుకు భయం వేస్తుంది. ఎప్పుడు కూలిపోతాయో అన్న విధంగా శిధిలావస్థకు వచ్చాయి. దాంతో వచ్చిన పర్యాటకులు లోపలికి వెళ్ళకుండా దూరం నుంచే నమస్కరించి వెళ్తారు దాంతో ఆదాయం అంతంత మాత్రమే వస్తుంది. పర్యాటక రంగంగా మారుస్తామన్న పెద్దలు, గ్రూపు దేవాలయాల్లో ఉన్న దేవస్థానం అధికారులు దానివైపే చూడరు. దాంతో గురుపౌర్ణిమి లాంటి పుణ్యదినాల్లో వచ్చే పర్యాలకులకు, భక్తులకు అక్కడ నిరాశే మిగుల్తుంది. ఎన్నో ఆలయాల్లో వ్యాసపౌర్ణిమి జరుపుతారు. ఆధ్యాత్మిక వైభవంగా గురుభక్తిని చాటుతారు. కానీ ఇక్కడ వసతులు లేకున్నా పర్యాలకులు వచ్చి వ్యాసభగవానుని స్ఫురణకు తెచ్చుకుంటారు. ఇదోపిన్నిక్ ప్రదేశంగా గత ఏభైఏళ్ళుగా వాసికెక్కింది, చిన్న కొండ...చక్కటి వాతావరణ..గుబురుచెట్లతో ఉంటుంది. గతంలో ఇక్కడ వ్యాసనారాయణనికి నిత్యం పూజలు జరిగేవి. భోగభాగ్యాలతో అలరారేది. కానీ, దేవదాయ శాఖ పున్యమా అని అవేం అక్కరకు రాలేదు. తలుపులు..తాళాలు ఉండవు. గతంలో చిన్నచిన్నమరామ్మత్తులు స్థానికులు చేయించారు. ఇక్కడ శివాలయ అద్వైత విధివిధానాలు ఉండేవని కొందరు చెబుతారు. ఆ వైరుధ్యాలతో కొంత వరకు ఆలయంపై ఎవరూ ఆసక్తి చూపలేదు. అయితే అదే కొండపై సలిగ్రమం ఒక పుట్టదగ్గర ఉండడంతో దానిని కూడా కొలుస్తున్నారు. భీష్మాఏకాదశికి దేవాదాయ శాఖ వస్తుంది. కాస్త హడావిడి చేస్తుంది. మరలా దాని విషయమై విస్మరిస్తారు. ఎంతో ఔషదగునమున్న మొక్కలు ఇక్కడ ఉంటాయని స్థానికలు నమ్ముతారు.

50ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రదేశాన్ని ఇప్పటికైనా దేవాదాయ శాఖ అభివృద్ధిచేస్త ఆదాయం వస్తుంది. చరిత్ర కాపాడడానికి ఆస్కారం కలుగుతుంది.

# యువతీ, యువకులు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

## విజయనగరం ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి



విజయనగరం: యువతీ, యువకులు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. దురదృష్టవశాత్తు నేడు చాలా మంది యువత చెడు మార్గాలను పట్టి, వ్యామోహాలకు లోనై, వ్యసనాలకు బానిసై, క్రిమినల్ కేసులలో నేరస్థులుగా మారుతున్నారని సీతం ఇంజనీరింగు కళాశాలను ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి అన్నారు. స్థానిక సీతం ఇంజనీరింగు కళాశాల విద్యార్థులకు విజయనగరం ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి మంగళవారం అవగాహన తరగతులను నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు ఒఎస్డి జె. రామ్మో హనరావు ఆదేశా లతో పట్టణంలోని సీతం ఇంజనీరింగు కళాశాలను ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి సందర్శించి, ఇంజనీరింగు విద్యార్థినీ, విద్యార్ధులతో మమైక మయ్యారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి మాట్లాడుతూ అలా కాకుండా, మంచి - చెడుల తారతమ్యాన్ని గుర్తించాలని, సన్మార్గంలో నడవాలన్నారు.

తోటి విద్యార్ధులతో సోదర భావంతోను, స్నేహంగా మెలగాలని, ర్యాగింగు పేరుతో జూనియర్ విద్యార్ధులతో హద్దుల దాటి ప్రవర్తించవద్దని, ర్యాగింగుకు పాల్పడితే విద్యార్థి జీవితం నాశనమై, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్‌ను ధరించాలని, పోలీసులు అపరాధ రుసుంలు వసూలు చేస్తారన్న భయంతో కాకుండా, ప్రాణాల రక్షణకు హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీతం ఇంజనీరింగు కళాశాల పిన్సిపాల్ డా॥ డి.వి.రామ్మూర్తి, డైరెక్టరు మజ్జి శశిభూషణరావు, కళాశాల సిబ్బంది ప్రసాద్, ఎస్పీసి ప్రోగ్రాం సమన్వయకర్త బాసిన చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని ఎండగట్టిన గుడివాడ



అనకాపల్లి : రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షాన్ని అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ మంగళవారం ఎండగట్టారు. ఆయనకు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వడంతో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విదానాలపై నిలదీసారు. గతంలో లక్షలాది మందికి ఉపాధి కల్పించామని ప్రగల్భాలు పలికారని, కాని వాస్తవంగా 30 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పించామని పేర్కొనడం దురదృష్టకరమన్నారు. గత ఐదేళ్లలో ఐటీలో అభివృద్ధి అన్నదే లేకుండా పోయిందన్నారు. 22 లక్షల కోట్ల పెట్టుబడులు, 43 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారని గుర్తుచేసారు. ఇప్పుడు కేవలం 30 మందికే ఇచ్చామనడం ఎంతవరకు సమంజసం అని నిలదీసారు. విశాఖలో ఇల్లుల కేటాయింపు లోపభూయిష్టంగా జరిగిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం అందరికీ ఇల్లులు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. మొట్ట మొదటిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టిన అమర్‌నాథ్ తన వాగ్దాటితో అందరినీ ఆకట్టుకున్నారు.

# ఈ నెలాఖరు లోపు ప్రభుత్వ భూమిని గుర్తించి

## సర్వే జరపాలి : ఆర్డీవో గోవిందరావు

నర్సీపట్నం : ఈ నెలాఖరు లోపల డివిజన్ పరిధిలో గల అన్ని మండలాలలో ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే జరపాలని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నర్సీపట్నం డివిజన్‌లో గల 10 మండల తహశీల్దార్, మండల సర్వేయర్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషాత్మకంగా తీసుకొన్న అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీలో భాగంగా అన్ని మండల పరిధిలో గల ప్రభుత్వ భూములను గుర్తించి నెలాఖరు లోపల సర్వే చేసి సిద్ధం చేయాలన్నారు. గ్రామాల వారీగా సర్వే జరిపి ప్రభుత్వ భూములను, గ్రామ కంఠం భూములను సర్వే నంబర్లను వాటి విస్తీర్ణలను గుర్తించి వారం రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. గుర్తించిన భూముల వివరాలను నెలాఖరు నాటిక తయారు చేసి ఉగాదికి పట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. గతంలో ఇల్లు పొందని నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న అర్హులను గుర్తించాలన్నారు. స్పందనకు సంబంధించి గత మూడు వారాలలో వచ్చిన పిటిషన్లను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. నిర్ణీత గడువు దాటిన పిటిషన్లను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశానికి 10 మండలాల తహశీల్దార్‌లు, మండల సర్వేయర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో గోవిందరావు

# కేడిపేట హైస్కూల్‌లో కనీస సౌకర్యాలు కరువు



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం కేడిపేట గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థుల కనీస సౌకర్యాలపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సర్వే చేపట్టిందని ఐద్వా డివిజన్ అధ్యక్షులు కెవి.సూర్యప్రభ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి తెలిపారు. అక్కడ నెలకొన్న సమస్యలపై గొలుగొండ ఎంఇఒ అమృతకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడుతూ ఈ సర్వేలో వాటర్ సమస్య తీవ్రంగా ఉందని గుర్తించారన్నారు. సెలవు రోజుల తర్వాత పాఠశాలకు వెళితే బ్రాందీ సీసాలు వంటివి విద్యార్థులు, ఉపాధ్యాయులు శుభ్రం చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఇక్కడ వాచ్‌మెన్ లేరు, కనీసం స్వీపర్ కూడా లేరన్నారు. మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్, ట్యాంకు లేదన్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, ఎల్లవరం బోర్డు స్కూల్‌లో నీటి కనెక్షన్ ఇవ్వకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో ఘనంగా

# గురుపౌర్ణమి వేడుకలు



కంచరపాలెం : 35వవార్డు కైలాసపురం రోడ్ శాంతినగర్లో ఉన్న శ్రీ షిరిడి సాయి ద్యానమందిరంలో శ్రీ గణేష్ సేవాసంగం ఆధ్వర్యంలో మంగళవారం గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ షిర్డీసాయి బాబా విగ్రహానికి తెల్లవారు జాము 5గంటల కు కాగడా హారతి,అనంతరం మంగళ స్నానం,తదనన్తరం బాబా విగ్రహానికి పాలాభిషేకం భక్తుల స్వాహస్థలతో జరిపారు.పది గంటలనుండి సాయినాదునికి పంచామృతాభిషేకం,సుగంధద్రవ్యాలతో అభిషేకం,11గంటలకు అన్నాభిషేకం,11.30 గంటల నుండి శ్రీ రామసాయి అలంకారం,శ్రీ స్సి సహస్ర నమార్చన,మంగళ నీరాజనం,12 గంటలకు మధ్యాహ్న హారతి,భక్తులకు అన్నసమరాదన (నారాయణ సేవ) జరిగింది.పరిసర ప్రాంతాలనుండి వందలాదిగా భక్తులు బాబావారిని దర్శించుకున్నారు. శ్రీ గణేష్ సేవా సంగం అద్యక్షులు దూది నర్సింగరావు, సభ్యులు కె. రామూర్తి,ఎం.బంగారయ్య, ఆర్.స్వామి నాయుడు,ఎం.కనక రాజు,బి.గోవింద్,ఎ. దేవ పాల్గొని గురుపౌర్ణమి వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# షటిల్ బ్యాట్మింటన్‌లో మరింత ఉన్నత శిఖరాలు అందుకోవాలి

## జిల్లా ఎస్పీ బి.రాజకుమారి



విజయనగరం: స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న యానాం స్పోర్ట్సు హాస్టల్‌కు ఎంపికైన శార్వాణి పోలీసు సంక్షేమ పాఠశాలవిద్యార్థి కె. ముఖేష్ కుమార్‌ను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో మంగళవారం అభినందించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో నడపబడుతున్న స్పోర్ట్సు హాస్టల్‌కు ఎంపిక కావడం పట్ల జిల్లా ఎస్పీ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ా క్రీడలను, చదవులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, చదువును నిర్లక్ష్యం చెయ్యవద్దని సదరు విద్యార్థి ముఖేష్ కుమార్‌కు సూచించారు. షటిల్ బ్యాట్మింటన్‌లో మరింతగా రాణించాలని, భారతదేశంకు పతకాలు అందించాలని ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలిపారు. స్పోర్ట్సు హాస్టల్‌లో ఒక్కొక్క విద్యార్థికి రోజుకు రూ॥ 200/-లు భోజనం కోసం భారత ప్రభుత్వం ఖర్చు చేస్తారని, క్రీడలకు అవసరమైన అన్ని సౌకర్యాలను, వసతులను ఉచితంగా కల్పిస్తారని ఆర్ఐ శంకరరావు జిల్లా ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకరరావు, పాఠశాల హెచ్ఎం ఎం. అప్పారావు,పాఠశాల బ్యాట్మింటన్ కోచ్ జమ్ము త్రినాథ్ పాల్గొన్నారు.

# పరబ్రహ్మ స్వరూపమే గురువు

## - ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఉపద్రష్ట వరప్రసాద్



విజయనగరం: పరబ్రహ్మ స్వరూపమే గురువు అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సాయి సత్సంగ సేవాసంఘ వ్యవస్థాపకులు ఉపద్రష్ట వరప్రసాద్ అన్నారు. మంగళవారం ఉదయం ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భారత వికాసపరిషత్తు ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రవచనం గావించారు. గురువును ఉపాసించడం సర్వాభీష్ట ప్రదాయకమని, గురువు - శిష్యునిలో విజ్ఞానాన్ని సృష్టించే విధాత అని వ్యవహార విపత్తులను దాటించే విష్ణువని, అజ్ఞానాన్ని హరించే పరమేశ్వరుడని వివరించారు. గురువు శుద్ధజ్ఞాన స్వరూపుడైన పరమాత్మ అని బ్రహ్మాండపురాణం ప్రకారం సకల కళానిధి అయిన వ్యాసభగవానుడు పుట్టిన తిధిని వ్యాసపౌర్ణమిగా, గురుపౌర్ణమిగా చేస్తారని అన్నారు. అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతులను ప్రసాదించే మార్గనిర్దేశకుడు గురువు అని అన్నారు. అనంతరం దేవాలయం ప్రధాన అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు వేద మంత్రాల పఠిస్తుండగా భారత వికాసపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, గీతాంజలి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు ఉమాబాలాజీ, నీరజ, డాక్టర్ భూపతి, డాక్టర్ లాలం శ్రీదేవిలు కలసి వరప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు.

## కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ+ప్రతిభావంతులకే అవకాశం

విజయనగరం : వార్డు వాలంటీర్ల ప్రక్రియ మంగళవారం కొనసాగింది. పట్టణంలోని 148 మంది అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూకు హాజరు కావాలని సమాచారం అందించారు. 75 శాతం అభ్యర్ధులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఏడు బృందాలుగా అధికారులు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ప్రతిభ కనబరచిన అభ్యర్ధులను మాత్రమే వార్డు వాలంటీర్ల పోస్టులకు ఎంపిక చేస్తున్నామన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడులు లేకుండా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్ధుల చదువు, సామాజిక స్పృహ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని మార్కులు వేస్తున్నామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రోస్టర్ పద్దతిలో ఎంపికైన వాలంటీర్లను ఆగస్టు మొదటివారంలో ప్రకటిస్తామన్నారు. వారికి శిక్షణ అందించిన అనంతరం ఆగస్టు 15వ తేదీ నుండి వార్డు వాలంటీర్లు తమ విధులను నిర్వర్తిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కనక మహాలక్ష్మి డిఇ అప్పారావు, ఎంహెచ్ఓ డా.ప్రణీత, మేనేజర్ ప్రసాద్, టిపిఓ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఏఎస్ఐ మృతి : మరొకరకి గాయాలు



విజయనగరం: జిల్లాలోని గుర్ల మండలం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న ఎస్.ఎస్.ఎస్.నగేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. అతని భార్య విజయ తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన నిన్న విశాఖ జిల్లా ఆనందపురం వద్ద చోటుచేసుకుంది. సోమవారం ఉదయం నగేష్ విశాఖపట్నంలోని సెవెన్‌హిల్‌సస ఆసుపత్రికి టివియస్ జుపిటర్‌పై బయలు దేరారు. మార్గ మధ్యలో బోయపాలెం దగ్గరకు రాగానే ఒక మోటారు సైకిల్‌ను తప్పించబోయి సడన్ బ్రేక్ వేయడంతో జుపిటర్ బోల్తాపడింది. నగేష్ తలకు తీవ్రగాయం కావడంతో సంఘటనా స్థలంలో మృతిచెందారు. వెనుకకన కూర్చున భార్య, పిల్లడు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే స్థానికులు హుటాహుటిన గాయత్రి ఆసుపత్రికి చికిత్సకై తరలించారు. ఈ కేసును ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నకిలీల నిరోధానికి లాబొరేటరీలు



విజయనగరం: రైతులు కొనుగోళ్లు చేస్తున్న విత్తనాలలో నకిలీలను నిరోధించేందుకు ప్రతి నియోజకవర్గంలో లేబరేటరీలు ఏర్పాటు చేస్తున్నమని జరిగిన వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి తెలిపారు. ఉగాదినాటికి ఇళ్ళు లేని నిరుపేదలకు ఇంటి స్థలం మంజూరుచేసే విధంగా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. కనీసవదు పాయాలు లేని పాఠశాలలు గుర్తించి నివేదిక ఇవ్వాలని కోరారు. వచ్చే ఏడాదికి అన్ని పాఠశాలల్లో ఇంగ్లీషు మీఇయం పాఠశాలలుగా మారుస్తామని తెలిపారు. ఈ కాన్ఫరెన్సులో విజయనగరం జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్, , జిల్లా ఎస్పీ రాజకుమారి, జెసి -2 సీతారామారావు, డిఆర్ఓ వెంకటరావు, అదనపు ఎస్పీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామశాలను ప్రారంబించిన హాసిని వర్మ



భీముని పట్నం: తగరపు వలస 13వ వార్డు చిల్లపేట లో హాసిని వర్మ ఆర్ధిక సహాయంతో అవంతి యువ సేవ సంఘము ఆధ్వర్యంలో శ్రీ వీరంజనేయ వ్యాయామశాల ను హాసినీ వర్మ . ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ యువత చేసే ప్రతీ మంచి కార్యక్రమాలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, ప్రజలకు మంచి చేసే దిశగా అడుగులు వేస్తూ అవంతి యువ సేవ సంఘము అనే సంస్థ ఏర్పాటు చేయబడింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి , కైలాష్ రెడ్డి ,సి పి రెడ్డి యువజన నాయకులు వంశీ రెడ్డి, క్రిష్ణ , చెన్న అశోక్ , భాకి చంద్ర శేఖర్ రెడ్డి , కాళ్ళ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు దివీస్ ఆర్థిక సహాయం




భీమునిపట్నం: ఇటీవల ఫ ణి తూఫాన్ వలన నష్ట పోయిన మత్స్య కారులకు భీమిలీ మండలం చిప్పా డ లో ఉన్న దివీస్ కంపిని వారు ఆర్థిక సహాయం అందజేశారు.తూఫాన్ తీవ్రత వల్ల సముద్రం లో వదిలిన తమ వలలు నష్ట పోయామని వీటి పైనే జీవనాధారం గా వున్న తమను ఆదు కో వా లని మత్స్య కారులు ధి వీస్ యాజమాన్యం సానుకూలంగా స్పందించి 70 వేలు విలువ చేసే ముడి సరుకును ది వీ స్ కో ర్ప రే షన్ సామాజిక బాధ్యత అధికారి ఇ ఎస్ నాగరాజు మంగళవారం అందజేశారు. అందించారు. ఈ ముడి సరుకును వల లు గా మత్స్య కారులు చేసుకున్నారు. ఈ సంధ్భంగా ది విస్ అధికారులు మాట్లాడుతూ త్వర లోనే మత్స్య కారులకు జీ పి ఎస్ మరియు సేఫ్టీ. జా కెట్స్ అందించడం తో పాటు వాటి ఉపయోగించడం వల్ల వచ్చే ఉపయోగాలపై. అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గరికిన పరుశురాం, ఉప సర్పంచ్ వెంకటరమణ వలలు నష్ట పోయిన మత్స్య కారులు పాల్గొన్నారు.

# మజ్జిగ పేకెట్స్ పంపిణీ

భీమునిపట్నం: భీమిలీ సెంటినియల్ ల యన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ చేసి న భక్తులకు మజ్జిగ పేకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో భీమిలీ సెంటినియల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చాగంటి సుబ్బారావు , సీనియర్ లయన్స్ క్లబ్ మెంబర్ బాలసుబ్రమణ్యం , మెంబెర్స్ ఎల్ .గణపతి , ఎస్. మాధవ శాస్త్రి, కె సునీత , ఎస్ బాబూ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సంధర్భంగా సాయినాధునికి అన్నాభిషేఖం



సింహాచలం : 72 వ వార్డు పరిది విజినిగిరిపాలెం చంద్రగార్డెన్స్ ఉమా రామలింగేశ్వరాలయంలో వేంచేసియున్న శ్రీ సాయినాధుని ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘణంగా నిర్వహించారు. ద్వాదశ గురువుగార్ల ఆధ్వర్యంలో అర్చకులు ఉదయ్ శర్మ సాయినాధునికి వ్యాస గురు పరంపర సహిత గోపూజ మరియు అన్న అభిషేఖం మరియు ప్రత్యేక పూజలు జరిపారు .గురుపౌర్ణమి సంధర్భంగా ఉదయం నుండే భక్తులు భారీ యెత్తున హాజరై సాయినాధునికి పాలాభిషేకాలు పూజలు సాయి పారాయణములు జరిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు సత్యవతి రాము తదితరులు పాల్గొన్నారు

# భీమిలీలో స్వామ్య గిరి ప్రదక్షణ



భీమునిపట్నం: ఆషాఢ శుద్ద పౌర్ణమిని పురస్కరించుకుని భీమిలి లోని శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయం దగ్గర నుండి స్వామ్య గిరి చుట్టూ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ రొంపిచెర్ల సింగరాచార్యుల ఆద్వర్యంలో భక్తులు గిరి ప్రదక్షణ గావించారు.

ప్రతి ఏటా క్రమం తప్పకుండా నిర్వహించే ఈ గిరి ప్రదక్షణ ద్వారా కోరిన కోర్కెలు తీరుతాయని, సంతా సాఫల్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ గిరి ప్రదక్షణ కార్యక్రమంలో భక్తులు సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమునిపట్నం సౌమ్య గిరి గోవిద నామస్మరణ తో మార్మోగింది.

ఉగ్ర నరసింహ స్వామి గుడి దగ్గర స్వామివారికి అభిషేకాలు చేసారు.ఆలయ ధర్మకర్తలు వెరుపండ కుటుంబ సభ్యులు భక్తులకు పానకం పులిహార పంపిణీ చేశారు.

## వనదుర్గ ఆలయంలో
# ఘనంగా ప్రత్యంగిరా హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గ ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.దుష్ట శక్తుల నుండి రక్షించేది శత్రువుల బాధల నుండి రక్షణకొరకు సకల కార్యాలయందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవత హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు సర్వజనహితం కొరకు దేవస్థానంలో మంగళవారం ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేదమంత్రాలను పారాయణ చేస్తూ హోమాన్ని చేశారు.అనంతరం వేద మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల నడుమ సుగంధభరిత ద్రవ్యాలకు షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణాహుతి సమర్పించారు.ఈ కార్యక్రమం ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఆద్వర్యంలో పురోహితులు చిట్టెం.నగేష్, కంచిభట్ల.వరదయ్య,కూచిభట్ల.ప్రసాద్,కొంపెల్ల నారాయణమూర్తి,వేదపండి తులు తదితరుల వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమీషనర్ ఈరంకి జగన్నాధరావు,ఛైర్మెన్ ఐవి.రోహిత్ అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొని యజ్ఞహోతృనకు ప్రదక్షిణ నమస్కారాలు చేసి హోమ ప్రసాదాన్ని స్వీకరించారు.

# రత్నగిరిపై ఘనంగా వ్యాస మహర్షి పూజలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు మంగళవారం వ్యాస పౌర్ణమి(గురు పౌర్ణమి) సందర్భంగా రత్నగిరిపై శ్రీ స్వామివారి దర్బారు మండపము నందు వ్యాస మహర్షి పూజలు ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి. సత్యనారాయణ ఆద్వర్యంలో ప్రధాన అర్చకులు ముత్య.సత్యనారాయణ, చామర్తి.కన్నబాబు, నాగాభట్ల.కామేశ్వరరావు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎంవి.సురేష్ బాబు,ఏసి.ఈరంకి. జగన్నాధరావు,ఛైర్మెన్ ఐవి.రోహిత్ మరియు వేద పండితులు, అర్చకులు,వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ శతాబ్ధి ఉత్సవ కమిటీ సభ్యునిగా డాక్టర్ జి.కె.డి ప్రసాద్

విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాల కమిటీ సభ్యునిగా ఏయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు డాక్టర్ జి.కె.డి ప్రసాద్ నియమితులయ్యారు. మంగళవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో జి.కె.డి ప్రసాద్‌కు నియామక ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఏయూ శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఏయూ చరిత్ర, అభివృద్దిని అధ్యయనం, రచన చేసే కమిటీలో డాక్టర్ ప్రసాద్‌కు స్థానం కల్పించారు. దీనిలో భాగంగా డాక్టర్ ప్రసాద్ కమిటి సభ్యులతో సమన్వయం చేస్తూ వర్సిటీ శతాబ్ధి చరిత్రను పుస్తక రూపంలో తీసుకువచ్చే ప్రయత్నం చేస్తారు. ఈ సందర్భంగా ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ వర్సిటీ అధించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి వర్సిటీ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలని సూచించారు. వర్సిటీ చరిత్ర అందరికీ తెలిసే విధంగా విలువైన సమాచారాన్ని అధ్యయనం చేసి సేకరించి అందుబాటులోనికి తీసుకురావాలన్నారు. ఏయూ శతాబ్ధి ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా వర్సిటీ ఉపకులపతి వ్యవహరిస్తుండగా, ఉపాధ్యక్షునిగా ఏయూ మాజీ రెక్టార్ ఆచార్య ఏ.ప్రసన్న కుమార్ , నల్సార్ వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య ఆర్.వెంకట రావు, ఇంజనీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి , కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు ఉన్నారు.

# శాకంబరీ అలంకారంలో రత్నగిరి దుర్గలు



శాకాంబరీ అలంకరణలో రత్నగిరి దుర్గ లు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆషాడ శుద్ద పౌర్ణమి పర్వదినంను పురస్కరించుకుని మంగళవారం రత్నగిరి క్షేత్ర రక్షకులైన వనదుర్గమ్మ, కనకదుర్గమ్మ, అమ్మవార్లతో పాటుగా గ్రామదేవత అయిన నేరెళ్లమ్మ అమ్మవార్లు శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనము ఇచ్చారు. అమ్మవార్లను పలు రకాలైన కూరగాయలతో దేవస్థానం తరుపున అలంకరించారు. శాకంబరీ అలంకారంలో అమ్మవారిని దర్శించుకుంటే వారికి ఏడాది పొడవునా ఆహర పదార్ధాలకు ఎటువంటి లోటు ఉండదని ఈ సందర్భంగా దేవస్థానం పండితులు పేర్కొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక ఒంటర్ల రామాలయం దగ్గర కొలువై యున్న శ్రీ షిర్డి సాయినాధుని ఆలయంలో పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం నుండే సాయినాధుని దర్శించు కొనేందుకు భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సాయినాధుని దర్శించు కొని,ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. గురు పౌర్ణమిని పురస్కరిం చుకుని సాయి నాధుని ఆలయ అర్చకులు మంచిరాజు.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురు పౌర్ణమి' లేదా 'వ్యాస పౌర్ణమి' అని అంటారని,ఇదే రోజు వ్యాస ముహాముని జన్మతిథి కావున మహాపర్వదినంగా అనాది కాలం నుంచీ భావిస్తున్నారు కావున ఈ రోజున గురుభగవానుడిని,వ్యాస మహర్షి, సాయిబాబాను పూజించేవారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అల్లాడ.సూరయ్యదొర,సాయి సేవక్ లు అల్లాడ.జగదీష్,శ్రీనివాస్ మరియు అర్చకులు ఎమ్.యస్.యన్.మూర్తి,విశ్వనాధ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గీతం ఎమ్ఆర్క్ తరగతులు ప్రారంభం

విశాఖపట్నం: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ద్వారా నిర్వహిస్తు ఎమ్ఆర్క్ సస్టైనబుల్ ఆర్కిటెక్చర్ తరగతులను భారత్ ఆర్కిటెక్చర్ సంఘ విశాక శాఖ అద్యక్షుడు ఎస్.ఎల్.ఎన్.శాస్త్రీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. శక్తి వనరులను పరిమితంగా వాడుకునే దిశగా ఆర్కిటెక్ట్‌లు డిజైనింగ్ లో శ్రద్ద వహించాలని సూచించారు. పర్యావరణ అంశాలను దృష్టిలో ఉంచుకుని పరిమిత వనరులను వినియోగించడంలో ఆర్కిటెక్ట్‌లు నైపుణాన్ని ప్రదర్శించాలన్నారు. నగరానికి చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ పి,ఆర్. భీమలింగేశ్వర రావు మాట్లాడుతూ తక్కువ వ్యయంతో పూర్తి అయ్యే టెక్నాలజీలపై ఆర్కిటెక్ట్ నిపుణులు దృష్టి పెట్టాలని పర్యావరణహితంగా నిర్మాణాలు ఉండేట్లు జాగ్రత వహించాలన్నారు.

## ఏయూలో ఫిట్‌నెస్ ట్రైయినింగ్ కోర్సు ప్రారంబించిన
# వైస్ ఛాన్సలర్ ఆచార్య జి నాగేశ్వరరావు




విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంధ్రర్వంలో మంగళవారం ఏయూ వ్యాయామ విద్యా విభాగం, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ డవలప్ మెంట్ కోర్సును ఏయూ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య జి నాగేశ్వరరావు మాట్లాతూ నిరుద్యోగ యువత, డిఫెన్స్ అభ్యర్థులకు ఈకోర్సు వర్సిటిలో ఏర్పాటు చేసామనామ్నరు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపి స్కిల్ డవలప్ మెంట్ కార్పోరేషన్ ఈకోర్సు చేసే వారికి సహాకారం అందిస్తుందన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య ఎం. ప్రసాదరావు మాట్లాడుతూ వర్సిలో ఈకోర్సు నిర్వహించడం యువతకు ఎంతో మంచి అవకాశంగా తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య టి బైరాగిరెడ్డి మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో నూతనంగా డిఫెన్స్ అభ్యర్థులకు మూడు కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతతోపాటు డిఫెన్స్ అభ్యర్థులు వినియోగించుకోవాలన్నారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపార్ ఆచార్య కె. రామ్మోహనరావు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ వర్సిటి ఎంతో అభివృద్ధి చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య జి నాగేశ్వరరావు కు అభినందనలు తెలిపారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎన్ విజయమోహన్ మాట్లాడుతూ స్కిల్ డవలప్ మెంట్ కోర్సుకు మూడునెలలు ఉంటుందని, ప్రాక్టికల్, థీయరీ నిర్వహిస్తామన్నారు. ఎపి స్కిల్ డవలప్ మెంట్ కార్పరేషన్ అధికారి టి.చామండీశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కోర్సు చేసిన మంచి అవకాశంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి, డాక్టర్ జి.ఎస్ వర్మ, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, పరిశోధకులు అసోక్, శ్రీను, సారధి తదిరులుపాల్గొన్నారు.





# జ్ఞానాన్ని పంచేది గురుదేవులే

## విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి



విశాఖపట్నం: జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు మరియు ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు నేడు 16.07.2019 మంగళవారం గురుపౌర్ణమి సందర్భంగా చాతుర్మాసదీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవంతుని దర్శన భాగ్యం వేదాంత జ్ఞానం వల్లనే కలుగుతుందని, ఆ జ్ఞానాన్ని గురుదేవులే అందించగలడని జగద్గురు విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు అన్నారు. మోక్షమార్గం దక్కాలి అని అంటే దారిదీపంగా గురువులు వినియోగపడతారని అని చెప్పారు. గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా ఋషికేశ్లో విశాఖ శ్రీ శారదాపీఠం మంగళవారం నాడు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వీటిలో భాగం పంచుకున్నారు. ఈ సందర్భముగా ఋషికేశ్ శాఖా భవనానికి విచ్చేసిన అశేష భక్త జనావళిని ఉద్దేశించి అనుగ్రహభాషణం చేసారు, మంగళాశాసనాలు అందించారు. శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి గురువు గొప్పతనాన్ని తెలియజేసిందని పెర్కొన్నారు. గురువులేని విద్య గుడ్డి విద్య అనే విషయాని పెద్దలు చెప్పనే చేప్పారు అని అన్నారు. ఇందువల్లనే ప్రతి మనిషి గురువు ప్రాధాన్యతను తెలుసుకుని మసులుకోవాలని తెలిజేసారు. విశాఖ శ్రీ శారదా పీఠం తపో పీఠం అని, భక్తి, జ్ఞాన, వైరాగ్యాలకు కేంద్రమని వివరించారు. ఈ సందర్భముగా ఉత్తరాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ అనుగ్రహభాషణం చేస్తూ సత్యాన్వేషణ చేయాలి అని అంటే గురువు తోడ్పాటు అత్యవసరం అని అన్నారు. మహాభారతంలో కూడా ధర్మరాజు, యక్షుడి ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఇదే విషయానే పూటంకించినట్లు స్వామి తెలియజేసారు. మనిషికి జ్ఞానమార్గాని ప్రభోధించేది గురువేనని పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భముగా శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మరియు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో ఋషికేశ్ లోని పావన గంగా నదికి పూజలు నిర్వహించారు. గంగమ్మతల్లికి పసుపు, కుంకుమ సమర్పించారు. అనంతరం గోమాతకు భక్తి శ్రద్ధలతో పూజలు జరిగాయి. గురుపౌర్ణిమ ఔచిత్యాన్ని తెలియజేసే విధంగా ఉత్తరాపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారికి అత్యంత భక్తి శ్రద్ధలతో గురుపూజ చేపట్టేరు. ఈ కార్యక్రమం భక్తుల సమక్షంలో కన్నుల పండుగుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ మున్సిపాల్ శాఖామాత్యులు శ్రీ మదన్ కౌశిక్, ఋషికేస్ మేయర్, పీఠం ట్రస్టీలు, ధర్మాధికారి, ఆస్థాన పండితులు మరియు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు వినతి: తాము చాతుర్మాసదీక్ష చేస్తునందువలన రెండు నెలలపాటు ఋషికేశ్లోనే ఉంటామని, అయితే తమ దీక్షకు దయచేసి భక్తులు ఎవరూ భంగం కలిగించవద్దని శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి తెలియజేసారు. ఈ రెండు నెలలపాటు తమ దర్శనం కోసం ఋషికేశ్ రావద్దని అన్నారు.



**పౌర్ణమి ప్రదిక్షణలు చేసిన భక్తులు**

**గ్రహణం సంధర్భంగా సాయంత్రం ఆలయం మూసివేత**

## అప్పన్నకు చివరి విడత చందన సమర్పణ

సింహాచలం : శ్రీ సింహాద్రి నాధునికి ఆషాడ శుద్ధ పౌర్ణమితో చివరి విడత చందన సమర్పణ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. చందన సమర్పణలో భాగంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేకపూజలు అనంతరం భాండాగారంలో ముందుగా సిద్ధంచేసిన సుగంధ ద్రవ్య వన మూళిక మిళితమైన మూడుమనుగుల చందనాన్ని స్వామికి చివరి విడత సమర్పణగా పూతపూయగా మొత్తం నాలుగు దఫాలుగా 12 మణుగుల చందనంతో స్వామికి నేటితో పూర్తి చందన రూపునిగా నిండు రూపంతో ఇకపై భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు చందన సమర్పణ అనంతరం ప్రత్యేకార్చనలు జరిపిన అనంతరం ఉదయం 6 గం లకు భక్తులకు దర్శనం కల్పించారు .



పౌర్ణమి పురష్కరించుకొని ఆలయ ప్రదిక్షణకు భక్తులు వేకువజామునుంచే భారీ ఎత్తున పాల్గొని ప్రదిక్షణలు చేశారు ప్రదిక్షణలు చేయు భక్తులు కొరకు దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అనంతరం గ్రహణం సందర్భంగా సాయంత్రం 6 గంటల తరువాత దర్శనములు నిలిపివేసి ఆలయాన్ని మూసివేశారు

## విశాఖ వ్యాలీ స్కూల్ కి పూర్వ వైభవం

### జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం: ప్రతిష్టాత్మకమైన విశాఖ వ్యాలీ స్కూల్ పూర్వపు వైభవాన్ని సంతరించ ుకునేందుకు సభ్యులందరూ కృషి చేయాలని పాఠశాల గౌరవ అధ్యక్షులయిన జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కమిటీ నొక దానిని ఏర్పాటు చేసి మైదానం, తరగతి గదులు, మరుగుదొడ్లను మరమ్మతులు చేసి అభివృద్ధి చేయాలన్నారు. గతంలో లానే వివిధ రకాల 9చీఖూడలు, ఆటలను 9ఖీ‹త్సహించాలన్నారు. పాఠశాల పరిపాలన, అకౌంట్లు విభాగం, పాఠ్యాంశాల విభాగాలను ఏర్పాటు చేసి అధికార యం9ఝఎగాన్ని బలోపేతం చేయాలన్నారు. పాఠశాల నిర్వహణ విధులను వికేం9గనికరించడం ద్వారా బోధన, నిర్వహణలో అభివృద్ధిని సాధించవచ్చునని పేర్కొన్నారు. అంతకుముందు కమిటీ సభ్యుల అభి9ఖీఎయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టరు ఎల్. శివశంకర్, జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన, సభ్యులు ప్రసన్న కుమార్. విజయకుమార్, ప్రసాదరావు, న్ిష వెంకటేశ్వరరావు, కేం9గనియ విద్యాలయం 9ఓఎంన్సిపాల్, విశాఖ వ్యాలీ స్కూల్ 9ఓఎంన్సిపాల్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ప్రసాదరెడ్డికి

# ఏయూ ఉపకులపతి బాధ్యతలు

**ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యాశాఖ**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా వర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మంగళవారం ఉదయం జిఓఆర్టి నెం 95తో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జె.ఎస్.వి ప్రసాద్ పేరుతో ఉత్తర్వులు వెలువడ్డాయి.

**ఆచార్య ప్రసాద రెడ్డి...**

ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆచార్యునిగా, పరిపాలనా దక్షునిగా, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణుడిగా సుపరిచితులు. ఆయన ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా 1987లో పదవీ బాధ్యతలను చేపట్టి సీనియర్ ప్రొఫెసర్గా నేడు సేవలు అందిస్తున్నారు. గతంలో ఆచార్య ప్రసాద రెడ్డి 2008-2011 వరకు రిజిస్ట్రార్గా, 2011-2012 వరకు వర్సిటీ రెక్టార్గా, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా, వర్సిటీలో పలు పరిపాలనా పరమైన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు.

**స్ఫూర్తిదాయక ఆచార్యులు....**

ఆచార్య ప్రసాదరెడ్డి వేలాది మంది విద్యార్థులను మలచిన స్ఫూర్తిదాయక ఆచార్యునిగా పేరుగాంచారు. ఆయన 32 సంవత్సరాలుగా బోధన వృత్తిలో కొనసాగుతున్నారు. ఆచార్య ప్రసాద రెడ్డి పర్యవేక్షణలో 41 మంది డాక్టరేట్లు అందుకున్నారు. ఆయన 180కిపైగా పరిశోధన పత్రాలను జాతీ, అంతర్జాతీయ జర్నల్స్లో ప్రచురించారు. వీటికి పలు అవార్డులు సైతం రావడం జరిగింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్ రంగాలలో అత్యంత ప్రముఖ పరిశోధకుల్లో ఆయన ఒకరుగా నిలచారు.

**ఉత్తమ ఆచార్యుడు...**

ఆచార్య ప్రసాద రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2011 సంవత్సరలో ఉత్తమ ఆచార్యునిగా అవార్డును స్వీకరించారు. ఆచార్య ప్రసాదరెడ్డి బోధన, పరిశోధన రంగాలతో పాటు పరిపాలనా రంగంలో సైతం తనదైన సమర్ధతను ఆయన చాటుకున్నారు. వర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్గా పదవులను పూర్తిచేసిన అనంతరం, విభాగాధిపతిగా కొనసాగడం ఆయన ప్రత్యేకత.

నిత్యం బోధన చేస్తూ విద్యార్థులకు మార్గదర్శకం చేస్తూ పూర్తిస్థాయిలో ఉపాదిని కల్పించే దిశగా కృషిచేసారు.




## కొత్త కోచ్లు కావలెను..బీసీసీఐ ప్రకటన

న్యూఢిల్లీ: భారత క్రికెట్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టీమిండియాకు కొత్త కోచ్ను ఎంపిక చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మంగళవారం బీసీసీఐ ప్రకటించింది. సీనియర్ పురుషుల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్, బ్యాటింగ్ కోచ్, బౌలింగ్ కోచ్, ఫీల్డింగ్ కోచ్, ఫిజియోథెరపిస్ట్, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది.

ప్రస్తుత హెడ్కోచ్ రవిశాస్త్రి కాంట్రాక్ట్ ప్రపంచకప్తోనే ముగిసింది. త్వరలో టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో శాస్త్రితో పాటు బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్, బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్, ఫీల్డింగ్ కోచ్ శ్రీధర్ కాంట్రాక్ట్ను మరో 45 రోజులు పొడిగించారు.

వరల్డ్కప్ వైఫల్యం తర్వాత ఫిజియో ప్యాట్రిక్ ఫర్హాత్, ట్రైనర్ శంకర్ బసు ఇప్పటికే తప్పుకున్న విషయం తెలిసిందే. రవిశాస్త్రి తర్వాత కొత్త గురువు ఎవరని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



అమరావతిలో శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత అసెంబ్లీ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం యువజన విభాగం అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com